ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 21, జులై 2023 16 పేజీలు



## తాలిపేరుకు భారీగా వరద నీరు

-24 గేట్లు ఎత్తివేత
-లక్ష క్యూసెక్కుల నీటి విడుదల





9లో...

# ప్రమాద ఘంటికలు

భద్రాచలం, ప్రభాతవార్త :
భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం వద్ద గోదావరి గురువారం రాత్రి 9 గంటలకు 42.3 అడుగుల ఎత్తులో ప్రవహిస్తూ 9,84,082 క్యూసెక్కుల వరద నీరు ప్రవహిస్తుంది. అయితే మధ్యాహ్నం 3.19 నిమిషాలకు 43 అడుగులకు చేరుకుని ఉగ్రరూపం దాల్చింది. వరద ఉధృతి 43 అడుగులకు చేరుకోగానే జిల్లా కలెక్టర్ డా.ప్రియాంక అలా అధికారులను అప్రమత్తం చేస్తూ 1వ ప్రమాద హెచ్చరిక ఉత్తర్వులు జారీ చేశారు. భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక సమయంలో 9,32,288 క్యూసెక్కుల వరద నీరు ప్రవహిస్తుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు వరద ముంపు ప్రాంతాల్లో అత్యవసర చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు.



### మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

భద్రాచలం ముంపునకు గురయ్యే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి వీలుగా యుద్ధ ప్రాతిపదికన సహాయక చేపట్టేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలని, గత వరదల్లో సమర్థవంతంగా పనిచేసిన అధికారుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రస్తుత హైద్రాబాద్ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న దురిశెట్టి అనుదీప్‌ను తక్షణమే బయలుదేరి భద్రాచలం వెళ్ళి అక్కడ పరిస్థితులను బట్టి సహాయక చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా

2 లో..









- నేడు 2వ ప్రమాద హెచ్చరికకు చేరువలో గోదావరి ..?
- వరదలపై అత్యవసర సేవలకు ఆదేశించిన సీఎం కేసీఆర్
- నేటి రాత్రి నుండి వరదలు తగ్గే వరకు భద్రాచలంలో బస చేయనున్న జిల్లా మంత్రి, హైద్రాబాద్ కలెక్టర్
- హైద్రాబాద్ కలెక్టర్‌కు ప్రత్యేక బాధ్యతలు
- లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తం
- జలదిగ్బంధంలో భద్రాచలం
- ఆగిన ప్రజావాణి
- డివిజన్ వ్యాప్తంగా కంట్రోల్ రూంలు ఏర్పాటు
- శ్రీరాముడి మెట్లను తాకిన నీరు
- అధికారులను అప్రమత్తం చేసిన జిల్లా కలెక్టర్
- గోదావరి వరద ముంపును పర్యవేక్షించిన ప్రభుత్వ విప్

# ఎడతెరపి లేని.. వాన

- పాఠశాలలకు సెలవులు ప్రకటించిన ప్రభుత్వం
- పలు చోట్ల మునిగిన లోతట్టు ప్రాంతాలు
- సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం

ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా గత రెండు రోజుల నుంచి ఎడతెరపు లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో జనజీవనం స్తంభించిపోయింది. రానున్న మూడు రోజుల పాటు భారీ వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ తెలిపిన నేపథ్యంలో ప్రభుత్వం పాఠశాలలకు సెలవులు సైతం ప్రకటించింది. చాలా చోట్ల లోతట్టు ప్రాంతాలు వరద నీటితో మునిగాయి. సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడిన పరిస్థితులు నెలకొన్నాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచనలు చేస్తున్నారు. ఇప్పటికే జిల్లా కేంద్రాల్లో టోల్ ఫ్రీ నెంబర్‌లు ఏర్పాటు చేశారు.





వివరాలు లోపలి పేజీల్లో...

# ఖనిజ అన్వేషణకు సన్నాహాలు

- రూ.కోట్ల విలువైన నిక్షేపాల కోసం రహదారులు
- పాత క్వారీలను పూడ్చి పెట్టాలని డిమాండ్లు
- పేలుళ్ళ వల్ల పెదవాగుకు నష్టం రాకూడదంటున్న రైతులు

అశ్వారావుపేట-ప్రభాతవార్త

అశ్వారావుపేట మండలంలో రూ.కోట్ల విలువ చేసే "ఫెల్‌స్పర్" ఖనిజాన్వేషణకు కౌంట్‌డౌన్ మొదలయింది. ఆంధ్రా ప్రాంతానికి చెందిన వ్యాపారులు కొందరు స్థానిక గిరిజనుల సహకారంతో తవ్వకాలకు సమాయత్తమవుతున్నారు. ఆసుపాక-నారాయణపురం గ్రామాల మధ్యన ప్రధాన రహదారికి దాదాపు నాల్గుకిలోమీటర్ల దూరంలో మైనింగ్ స్పాట్



ఉండటంతో.,కొందరు రైతుల సహకారంతో పొలాల్లోంచి.,కొత్త మార్గాన్ని నిర్మిస్తున్నారు. దీనివల్ల ఖనిజ సంపద రవాణాతో పాటుగా, ఆయా రైతుల వ్యవసాయ పనుల నిమిత్తం రాకపోకలకు కూడా సౌకర్యం కలుగుతున్నది.

2వ పేజీలో...

## గోదావరి ప్రమాద ఘంటికలు

### (మొదటి పేజీ తరువాయి..)

ఉండాలని ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంతో పాటు కలెక్టరేట్, తహసిల్దార్ కార్యాలయాల్లో కంట్రోల్ రూంలు ఏర్పాటు చేయాలని, సహాయక చర్యల కోసం హెలీకాప్టర్, ఎన్‌డీఆర్ఎఫ్ దళాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వరదలపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని సీఎం ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ఇంచార్జ్ మంత్రి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ హుటాహుటిన భద్రాచలం చేరుకుని నేటి రాత్రి నుండే అధికారులను అప్రమత్తం చేస్తూ వరద ఉధృతి తగ్గే వరకు భద్రాచలంలోనే బస చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు సమాచారం. ఎటువంటి పరిస్థితులు ఎదురైనా సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కంట్రోల్ రూంలు, హెలికాప్టర్లు సహాయక చర్యలకు సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలియజేశారు. జిల్లా కలెక్టర్ అధికారులను వరద ముంపు ప్రాంతాలలో పర్యటించి ప్రజలను అప్రమత్తం చేయాలని, ఇప్పటికే ముంపుకు గురైన కొత్తకాలనీ వంటి ముంపు ప్రదేశాల నుండి కొన్ని కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించామని, అవసరం అయితే మరిన్ని కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. భద్రాచలం నుండి చర్ల వైపు వెళ్ళు జాతీయ రహదారిపై భద్రాచలం శివారులోని రాజుపేట వద్ద నీరు ప్రవహించడంతో భారిగేడ్లు పెట్టి రక్షణ చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. ఇదిలా ఉండగా ఇప్పటికే చర్ల, దుమ్ముగూడెం, వెంకటాపురం, వాజేడు, మండలాలకు రహదారులపై నీరు ప్రవహించడంతో అనేక గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయి డివిజన్ వ్యాప్తంగా ప్రజారవాణా ఎక్కడికక్కడే స్థంభించిపోయింది. జిల్లా కలెక్టర్ ముంపు ప్రాంత ప్రజలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెనువెంటనే అధికారులకు సమాచారం తెలియజేయాలని జిల్లా కలెక్టర్, ఐటిడిఏ, సబ్ కలెక్టర్, బూర్గంపహాడ్ తహసిల్దార్, దుమ్ముగూడెం తహసిల్దార్, చర్ల తహసిల్దార్, మణుగూరు తహసిల్దార్ కార్యాలయాల్లో కంట్రోల్ రూంలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తున్నారు. గత నాలుగు రోజుల నుండి భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో భద్రాచలం డివిజన్‌తో పాటు గోదావరి నదికి ఎగువ ప్రాంతాలలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు ఉప్పొంగి లక్షలాది క్యూసెక్కుల నీరు గోదావరి నది లోనికి చేరుతుంది. దీనితో గురువారం అర్ధరాత్రి 1 గంటలకు 36.80 అడుగులుగా ఉన్న గోదావరి క్రమక్రమంగా పెరుగుతూ ఉదయం 9 గంటలకు 40 అడుగులకు చేరుకుంది. అయితే గోదావరి ఎగువ ప్రాంతమైన లక్ష్మీబ్యారేజ్ (మేడిగడ్డ)కు భారీ స్థాయిలో వరద నీరు చేరడంతో 65 గేట్లు తెరిచి 6,22,600 క్యూసెక్కుల నీటిని గోదావరి దిగువ ప్రాంతానికి విడుదల చేశారు. సరస్వతి బ్యారేజ్ నుండి 15 గేట్లు విడుదల చేసి 18,900 క్యూసెక్కుల నీటిని విడుదల చేయగా గోదావరి ఉపనదులైన తాలిపేరు 25 గేట్లకు గాను 24 గేట్లు తెరిచి లక్ష క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. అయితే ఇప్పటికే తాలిపేరు 74 మీటర్ల ఎత్తును కలిగి ఉండగా 71 మీటర్ల ఎత్తులో నీటి ప్రవాహం కొనసాగుతుంది. కురుస్తున్న భారీ వర్షాలకు ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం నుండి భారీ స్థాయిలో వర్షపు నీరు చేరుతుంది. అదేవిధంగా కిన్నెరసాని నుండి భారీ స్థాయిలో వరద నీరు పోటెత్తడంతో గేట్లు ఎత్తి భారీ స్థాయిలో వరద నీరు విడుదల చేసే అవకాశాలు ఉన్నాయి. ఈ విధంగా లక్షలాది క్యూసెక్కుల నీరు గోదావరి నదిలో చేరడంతో భద్రాచలం గోదావరి గురువారం సాయంత్రం 5 గంటలకు 43.3 అడుగులకు చేరుకుని 9,46,412 క్యూసెక్కుల వరద నీరు ప్రవహిస్తుంది. ఈ వరద ఉధృతి ఇదే విధంగా కొనసాగితే నేడు సాయంత్రానికి 48 అడుగులకు చేరుకునే అవకాశాలు ఉన్నాయని, లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. నేడు సాయంత్రానికి రెండువ ప్రమాద హెచ్చరిక (48 అడుగులు) చేరుకునే అవకాశం ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

**-శ్రీరాముడి మెట్లను తాకిన వర్షపు నీరు**

గత నెల రోజుల నుండి శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయ సమీప ప్రాంతాలలోని, కరకట్ట సమీపంలోని ప్రజలు గోదావరి వరదలు సమీపించే సమయం ఆసన్నమైందని, త్వరిత గతిన కట్టపై ఉన్న స్లూయిస్‌లను పటిష్టం చేసి భారీ మోటార్‌లను ఏర్పాటు చేయాలని వేడుకుంటూనే ఉన్నారు. పెడ చెవిన పెట్టిన ఇరిగేషన్ అధికారులు స్లూయిస్ మరమ్మత్తులు చేపట్టి నత్తనడక పనులు నిర్వహించారని నేడు ముంపుకు గురైన రామాలయ పరిసర ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత నాలుగు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు భద్రాచలం పట్టణంలోని వర్షపు నీరు లోతట్టు ప్రాంతం అయిన కరకట్ట స్లూయిస్ వద్దకు చేరుకుని భారీ స్థాయిలో నిలిచింది. గత రెండు రోజుల క్రితం వరకు గోదావరిలో వరద నీరు తక్కువ ఉండడంతో స్లూయిస్‌లు తెరిచి వర్షపునీటినంత గోదావరిలోనికి విడుదల చేశారు. కానీ బుధవారం నుండి గోదావరి వరద పెరగడంతో వరద నీరు పట్టణంలోకి ప్రవేశించకుండా స్లూయిజ్‌లను మూసివేయడం జరిగింది. అయితే గడిచిన 16 గంటల సమయంలో భద్రాచలం నందు 29.3 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైంది. పట్టణంలో కురిసిన వర్షపు నీరు భారీస్థాయిలో కరకట్ట సమీప ప్రాంతానికి ప్రవేశించింది. స్లూయిస్‌ల వద్ద భారీ మోటార్‌లు ఏర్పాటు చేయకపోవడంతో వర్షపు నీరు కరకట్ట సమీపంలో ఉన్న విస్తా కాంప్లెక్స్‌తో పాటు శ్రీసీతారామచంద్రస్వామి వారి మెట్ల మార్గం, అన్నదానసత్రం, చప్టాదిగువ ప్రాంతాలు మొత్తం వర్షపు నీటితో ముంపుకు గురైంది. దీనితో సమీప ప్రాంత ప్రజలందరూ అధికారుల నిర్లక్ష్యానికి ఆగ్రహానికి గురై భారీ సంఖ్యలో సీపీయం పార్టీ ఆధ్వర్యంలో భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించి స్లూయిస్‌ల వద్ద తక్షణమే భారీ స్థాయి మోటార్‌లను ఏర్పాటు చేసి వర్షపు నీటిని వెంటనే గోదావరి నదిలోకి తరలించాలని, ఈ నిర్లక్ష్య ధోరణికి కారణమైన అదికారులపై చర్యలు తీసుకోవాలని స్థానిక ఆర్డీవో రత్నకళ్యాణికి వినతిపత్రం అందజేశారు. జరిగిన ఘటనపై స్పందించిన జిల్లా కలెక్టర్ తక్షణమే నివారణ చర్యలు చేపట్టి అధికారులను అప్రమత్తం చేసి యుద్ధప్రాతిపదికన వర్షపు నీటిని మోటార్‌ల ద్వారా గోదావరి లోనికి తరలించారు. హోరున వర్షాన్ని సైతం లెక్కచేయకుండా జిల్లా కలెక్టర్ డా.ప్రియాంక ఆలా, ఐటిడిఏ పీవో పత్రిక్‌జైన్‌లు నది పరివాహక ప్రాంతాలను, కరకట్ట వద్ద ఉన్న స్లూయిస్‌లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. అదేవిధంగా వర్షపు నీటితో మునిగిన విస్తా కాంప్లెక్స్, రామాలయం పరిసర ప్రాంతాలను సందర్శించి ఎంతటి భారీ వర్షాలు వచ్చినా వర్షపు నీటిని యుద్ధ ప్రాతిపదికన గోదావరిలోనికి తరలించడానికి తగిన చర్యలు చేపట్టినట్లు ప్రజలకు తెలియజేశారు.

**-గోదావరి వరద ముంపును పర్యవేక్షించిన ప్రభుత్వ విప్**

భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి వరదల ఉధృతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, పినపాక శాసనసభ్యులు మరియు భద్రాద్రికొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అధికారులతో కలిసి గోదావరి కరకట్టపై నుండి పరిశీలించారు. గోదావరి వరదల వల్ల ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని అదికారులను ఆదేశించారు. వరదలు పెరిగే సూచనలు ఉన్నప్పుడు ముంపు ప్రజలకు అవగాహన కల్పించి పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. అధికారులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. ముంపు ప్రాంత ప్రజలను తరలించే సమయంలో అన్ని సదుపాయాలు కల్పించడంతో దృష్టి సారించాలని పేర్కొన్నారు. కాలువలు చెరువులు, కుంటలు చెక్ డ్యాంల వద్ద రక్షణ చర్య తీసుకోవాలన్నారు. రెవెన్యూ, పంచాయతీ ఇరిగేషన్, విద్యుత్ పోలీసు, ఆరోగ్య శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. అత్యవసరమైతే తప్ప ప్రజలకు బయటకు రావద్దని సూచించారు.

## ఖనిజ అన్వేషణకు సన్నాహాలు

### (మొదటి పేజీ తరువాయి..)

ఇందులో కొంత మేర పంచాయతీరాజ్ శాఖ వారు తమ నిధులతో ఎర్త్‌వర్క్ చేయగా, తత్తిమాదంతా ఆ ప్రైవేటు పెట్టుబడులే. ఈ కొత్త వెంచర్ మొదలయితే స్థానికులకు చాలామందికి తిరిగి ఉపాధి దొరుకుతుంది.

**మూసేసిన క్వారీలను పూడ్చాలని డిమాండ్లు :**

ఇదిలా ఉండగా.,రంగాపురం వద్ద ఇప్పటిదాకా సాగిన మైనింగ్‌కి సంబంధించిన పెద్దపెద్ద గోతులను ఎంత వీలైతే అంత తొందరగా పూడ్చిపెట్టాలని చుట్టుపక్కల గ్రామాల వారంతా విజ్ఞప్తి చేస్తున్నారు. సర్వే నెంబర్లు 56/2, 56/3, 56/4, 66/2, అలానే మరో సర్వే నెంబర్:58లో ఏకంగా 43.05 హెక్టార్లలో వీటన్నింటిమీదా కలిపి 52 హెక్టార్ల వరకూ గతంలో మైనింగ్‌కి అనుమతులున్నాయి. ఓ గిరిజనుడి పేరుతో కథ నడిచింది. వాస్తవానికి 2026 సంవత్సరం నుంచి 2028 దాకా వీళ్ళకి ఇక్కడ తవ్వకాలకు వెసులుబాటు ఉన్నా.,కోవిడ్ కొట్టిన దెబ్బకు వ్యాపారాలు కుదేలయ్యాయి. మార్కెట్ ఒడిదుడుకులతో పాటుగా ఇతరత్రా అనేక సాంకేతిక అవరోధాల నేపథ్యంలో.,పెట్టుబడి కన్నా రాబడి స్వల్పమైపోయినట్లు నిర్వాహకులు తరచూ గగ్గోలు పెడుతున్నారు. దీనికితోడు ఈ మైనింగ్‌కి అతి సమీపంలోనే పెద్దవాగుప్రాజెక్ట్ పియర్స్ ఉన్నాయి. తవ్వకాల్లో వినియోగించే అత్యంత శక్తివంతమైన పేలుళ్ళ కారణంగా అమూల్యమైన రిజర్వాయర్ కుప్పకూలుతున్నదంటూ.,కొన్ని ఏళ్ళుగా ఆయకట్టు రైతాంగం కూడా తీవ్రస్థాయిలో ఆరోపణలు చేస్తున్నది. జిల్లా కలెక్టర్‌కి కూడా పరిశ్రమ్కతికి వెళ్ళి మరీ ఫిర్యాదు చేశారు. ఈ పర్యవసానాలతో అశ్వారావుపేట ఇరిగేషన్ సబ్‌డివిజన్ కదిలింది. క్వారీ నిర్వాహకులకు పలుమార్లు నోటీస్‌లు కూడా జారీ చేసింది. అంటే ప్రాజెక్ట్ మీద పేలుళ్ళ ప్రభావం ఉన్నదని ఆ ఇంజనీర్లు అంగీకరించినట్లేగా. దీంతో గడచిన రెండేళ్ళుగా బ్లాస్టింగ్స్ ఆపేశామని సంబంధిత బాధ్యులు కొందరు ప్రభాతవార్తకు వివరించారు. గతంలో తవ్వితీసిన ఫిల్‌స్పర్ ని ప్రాసెస్ చేసుకోవడం తప్ప, రంగాపురం వద్ద కొత్తగా తవ్వకాలేవీ లేవని వారు స్పష్టం చేస్తున్నారు. కాగా ఇందులో ఏర్పడ్డ గోతులను పూడ్చుకుంటే పశువులకు, మనుషులకు కూడా ప్రమాదం సంభవిస్తుందని ప్రజలు భయపడుతున్నారు. "మైన్స్ అండ్‌క్వారీస్ ఎమెండ్‌మెంట్స్ టు తెలంగాణా స్టేట్ మైనర్ మినరల్ కన్సెషన్ రూల్స్ 1996- ద్వారా ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ (మైన్స్-1) డిపార్ట్‌మెంట్ జీఓ ఎంఎస్ నెంబర్: 37- తేది:26.07.2016 ప్రకారం మైనింగ్ తో ఏర్పడ్డ గోతులను పూడ్చిపెట్టేందుకు మొత్తం 7 క్లాజ్‌లను విశదీకరించారు. ఈ పనులను సకాలంలో నిర్వహిస్తామని మైనింగ్ నిర్వాహకులు కూడా చెబుతున్నారు. కాకపోతే ఇప్పుడొచ్చిన చిక్కల్లా ఏమంటే కొత్తగా మొదలుకాబోతున్న మైనింగ్‌ల పేలుళ్ళ ధాటి కూడా పెద్దవాగు మీద ఏదైనా ప్రభావం చూపిస్తుందా లేదా అనేది కొత్తగా ఏర్పడుతున్న సందేహాలు. పూర్వపు మైనింగ్ స్పాట్, ప్రాజెక్ట్‌కి ఉత్తర బాగంలో ఉండగా ఇప్పుడు పడమటి దిక్కుకి మారుతున్నది. ఈ కొత్త వెంచర్‌కి రిజర్వాయర్ లాకులకు మధ్యన ఎంత దూరం ఉన్నది ? ఎవరైతే ఒరిజినల్ గిరిజన లైసెన్స్ హోల్డర్ ఉన్నారో.,వ్యాపార, బ్యాంకు లావీదేవీలన్నీ వారిపేరుమీదనే నడుస్తాయా ? అనే అంశాలపై ఎలాంటి సంశయాలూ అవసరం లేదని నిర్వాహకులు భరోసా ఇస్తున్నారు.

## మీడియాపై పోలీసుల ఆంక్షలు

**-కరకట్టపై మీడియాకు నో ఎంట్రీ**

**-వరదలపై కవరేజీకు మీడియా పాసులు ఇవ్వాలంటున్న జర్నలిస్టుల సంఘాలు**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాచలంలో ప్రతి సంవత్సరం సంబవించే వరదల విపత్తుల గురించి అనునిత్యం సమాచారం సేకరణతో ఇటు అధికారులకు, ప్రజలకు మధ్యలో సమన్వయంగా పనిచేసే మీడియాపై పోలీసులు ఆంక్షలు విధించడం హేయమైన చర్యగా జర్నలిస్టు సంఘాలు తప్పుపడుతున్నాయి. వరద ప్రభావిత ప్రాంతాలలోని ప్రజలు ఎప్పటికప్పుడు మీడియాల ద్వారానే సమాచారం తెలుసుకుని అప్రమత్తంగా ప్రవర్తిస్తుంటారు. అధికారులు సైతం మీడియా ప్రతినిధులు ఇచ్చే సమాచారం మేరకు అనేక విపత్తులను గుర్తించి సమర్ధవంతంగా ఎదుర్కొన్న సంఘటనలు కోకొళ్ళలు. కానీ ఇటీవల కాలంలో భద్రాచలంలో మీడియా ప్రతినిధులను సమాచార సేకరణ విషయంలో స్థానిక పోలీసులు అడ్డుకుంటూ ఇబ్బందులు కలిగిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గురువారం గోదావరి మొదటి ప్రమాద హెచ్చరిక ప్రకటన సమయంలో మీడియా ప్రతినిధులు గోదావరి చిత్రాలను సేకరించడానికి కరకట్ట వద్దకు సమీపించగా మీడియా ప్రతినిధులకు కట్టపైకి అనుమతి లేదని, వీఐపీలకు మాత్రమే ప్రవేశం ఉన్నదని అడ్డగించిన సంఘటన చోటు చేసుకుంది. వరదల సమయంలో ప్రభుత్వం తరుపున వచ్చిన ప్రజాప్రతినిధులు, మరో పక్కన జిల్లా అదికారులు ఇచ్చిన సమాచారాలను ప్రజలకు చేరవేయడానికి పనిచేసే మీడియా ప్రతినిధులను అడ్డగించడం సమంజసం కాదని కరకట్టపై విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులను అడగగా పై అధికారుల ఉత్తర్వులు ప్రకారమే మేము నడుచుకుంటున్నామని తెలియజేశారు. స్థానిక సీఐ పీ.నాగరాజురెడ్డిని పరిస్థితిపై ప్రభాతవార్త ప్రతినిధి వివరణ కోరగా .. మేము వీఐపీల



వెంట విధులు నిర్వహిస్తున్నామని, మీ మీడియా ప్రతినిధుల వల్లనే విధులు నిర్వహించలేకపోతున్నామని, కరకట్ట పైకి ప్రవేశం లేదని పేర్కొన్నారు. మీడియా ప్రతినిధులే కనుక సమాచార సేకరణ విధులను బహిష్కరిస్తే ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధుల సూచనలు ప్రజలకు అవకాశం ఉంటుందా అని జర్నలిస్టు సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. జిల్లా కలెక్టర్, స్థానిక సబ్ కలెక్టర్ తక్షణమే మీడియాపై ఆంక్షలను తొలగిస్తూ, మీడియా ప్రతినిధుల పట్ల స్థానిక అధికారులు సమన్వయంతో స్నేహపూర్వకంగా ప్రవర్తించేటట్లు ఆదేశాలివ్వాలని జర్నలిస్టు సంఘాలు కోరుతున్నాయి.

**-వరదలపై కవరేజీకు మీడియా పాసులు ఇవ్వాలంటున్న జర్నలిస్టుల సంఘాలు**


వరదలు వంటి విపత్తుల సమయాలలో జర్నలిస్టులను పోలీసులు అడ్డుకోవడం పరిపాటిగా మారిపోయిందని, జర్నలిస్టులు ప్రశ్నిస్తే మీ మీడియా ప్రతినిధుల వల్లనే విధులకు ఆటంకం కలుగుతుందని స్థానిక పోలీసు అధికారులు ఆరోపిస్తున్నారని జర్నలిస్టు సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. వరదలలో మీడియా కవరేజ్ చేస్తున్న మీడియా ప్రతినిధులకు ఎటువంటి ఆంక్షలు విధించకుండా స్వేచ్ఛగా విధులు నిర్వహించుకోవడానికి భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వార్ల కళ్యాణం, వైకుంఠ ఉత్తరద్వార దర్శనం సమయాలలో మీడియా ప్రతినిధులకు జారీ చేసే పాస్‌ల మాదిరిగా విపత్తుల సమయంలో కూడా పాస్‌లు జారీ చేయాలని జర్నలిస్టు సంఘాలు కోరుతున్నాయి.

# సత్తుపల్లిలో " బొగ్గుకు బ్రేక్ "

## వర్షం వల్ల లక్షా 20 వేల టన్నుల బొగ్గు

## ఓబి 5.30 లక్షల క్యూ.మి మట్టికి ఆటంకం

## సత్తుపల్లిలో 50 మి.మి.వర్షం



***సత్తుపల్లి, జూలై 20, ప్రభాతవార్త:***

బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను ప్రభావంగా గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల సత్తుపల్లిలోని ఉపరితల గనులలో బొగ్గు వెలికి తీయడానికి బ్రేక్ పడింది. ఎడతెరపి లేకుండా గత మూడు రోజులుగా వరుసగా కురుస్తున్న వర్షం వరద వల్ల సత్తుపల్లిలోని జేవీఆర్, కిష్టారం గనులలో నీరు చేరడంతో బొగ్గు తీయడానికి తీవ్ర అంతరాయం ఏర్పడింది . ఈ రెండు ఓసీలలో వర్షపునీరు భారీగా చేరడంతో లక్షా



20 వేల టన్నుల బొగ్గు వెలికితీయడానికి అంతరాయం ఏర్పడగా, ఓబి 5 లక్షల 30 వేల క్యూ.మీటర్ల మట్టి తీయడానికి తీవ్ర ఆటంకం ఏర్పడింది. మూడు రోజులుగా కురుస్తున్న జోరు వర్షాల వల్ల సత్తుపల్లిలో 50.మి.మి వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. పై ఓసీలో వర్షపునీరు చేరినప్పటికీ పైన ఉన్న బొగ్గు నిల్వలను 80 శాతంమేర సరఫరా చేస్తున్నామని, కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. సాలెం రాజు గురువారం ప్రభాతవార్తకు చెప్పారు. గనులలో చేరిన వర్షపునీటిని బయటకు పైపుల ద్వారా తీయిస్తున్నామని జీఎం తెలిపారు. గనుల్లోని వరదనీరు వల్ల బురదయంగా కావడంతో వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. నాలుగు రోజులలో అన్ని క్లియరన చేయిస్తామని జీఎం తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే సహించం

## కేంద్ర,రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే



***కామేపల్లి, జూలై 20 ప్రభాతవార్త:***

ఎన్నికలకు ముందు అనంతరం చేసిన హామీల అమలులో బిఆర్ఎస్ సర్కారు పూర్తిగా వైఫల్యం చెందిందని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, పింజరమడుగు ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేవండ్ల రామకృష్ణ, బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య, ఎస్సీ సెల మండల్ అధ్యక్షులు రాయబారపు కవిరాజు అన్నారు. కామేపల్లి మండలం పాతలింగాలలో గురువారం నిర్వహించిన సమావేశంలో వారు ప్రసంగించారు. ప్రభుత్వ వైఖరిని అడుగడుగునా ఎండగడతాం అన్నారు. కాంగ్రెస్ పార్టీని ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు విమర్శిస్తే సహించంఅన్నారు. కేంద్ర, రాష్ట్రంలో అధికారంలోకి ఇక వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీని విమర్శించే ముందు ఆత్మపరిశీలన చేసుకోవాలని డిమాండ్ చేశారు. 24 గంటల ఉచిత విద్యుత్ అమలు ప్రచారం ఒట్టి బూటకమన్నారు. కాంగ్రెస్ పార్టీని విమర్శించిన ఎమ్మెల్యే, ఇతర బిఆర్ఎస్ నేతలు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీని విమర్శించే నైతిక హక్కు ఎంతమాత్రం వారికి లేదన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు చామంతులు విశ్వనాథం, నల్లమోతు మురళి, మాలోతు బావుసింగ్, జక్కంపూడి వెంకటేశ్వర్లు, మేకల అశోకు, పింగళి రామ్మూర్తి, ఒంగూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న పొన్నెకల్లు బుగ్గవాగు నీటి మట్టం

***కామేపల్లి, జూలై 20 ప్రభాతవార్త:***



కామేపల్లి మండలం పొన్నెకల్లు బుగ్గవాగు నీటి మట్టం క్రమ క్రమంగా పెరుగుతుంది. గత 3రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో వరద నీరు భారీగా వచ్చి చేరడంతో నీటి మట్టం పెరిగింది. అదే విధంగా మండలంలో సాగునీటి వనరులు నీటితో నిండి కళకళలాడుతుండటంతో ఇక ఖరీఫ్ పంటల సాగుకు డోకా లేదని అన్నదాతలు పేర్కొన్నారు. కాగా 49.6మీ. మీ. వర్షపాతం నమోదైనట్లు తహాశీల్దార్ కోట రవికుమార్ గురువారం తెలిపారు.

# నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ వాయిదా

***కామేపల్లి, జూలై 20 ప్రభాతవార్త :***

కామేపల్లి మండలంలో నులిపురుగుల నివారణకు సంబంధించిన మాత్రల పంపిణీ కార్యక్రమం వాయిదా పడిందని డాక్టర్ నెల్లూరి చందన తెలిపారు. గురువారం మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్వాడీలు, కళాశాలలో నులిపురుగుల నివారణ కోసం మాత్రలు పంపిణీ చేయాల్సి ఉంది. భారీ వర్షాల కారణంగా ఈ పంపిణీ కార్యక్రమంను వాయిదా వేసిన్నట్లు ఆమె తెలిపారు. తిరిగి ఎప్పుడు నిర్వహించేది తర్వాత తెలియజేస్తామన్నారు.

# కార్మికుల సమ్మెకు రాజకీయ పార్టీల సంఘీభావం



***కామేపల్లి, జూలై 20 ప్రభాతవార్త :***

కామేపల్లి మండల కేంద్రంలో గత 15రోజులు గా గ్రామ పంచాయితీ కార్మికులు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు మద్దతుగా రాజకీయ పార్టీలు గురువారం సంఘీభావం తెలిపారు. అనంతరం జేఏసీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయితీ కార్మికుల సంఘం మండల అధ్యక్షులు నరాటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సీపీఎం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు, ప్రజాపంథా మండల కార్యదర్శి ఎన్వీ రాకేష్, పింజరమడుగు ఎంపీటీసీ, కాంగ్రెస్ మండల నాయకులు నల్లమోతు లక్ష్మయ్య, న్యూడెమెక్రసీ నేత కోల లక్ష్మీనారాయణ పాల్గొని ప్రసంగించారు. గ్రామ పంచాయితీ కార్మికులు చేస్తున్న పోరాటానికి అండగా ఉంటామన్నారు. ఈ సమావేశంలో కార్మిక సంఘంకు చెందిన శీలపాక శేషయ్య, మూడు సురేష్, కన్నెబోయిన హనుమంతరావు, భాస, రాందాస్, మల్లెంపాటి వెంకటేశ్వర్లు, సర్వయ్య, వెంకటేష్, వంశీ, నాగభూషణం, భద్ర, తిలక్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# నాగ ప్రసాద్‌ను పరామర్శించిన మువ్వా, కొండూరు



***పెనబల్లి రూరల్, జూలై 20, ప్రభాతవార్త:***

మండల పరిధిలోని వియ్యంబంజర్ గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు పులిచర్ల నాగ ప్రసాద్ ఇటీవల స్వల్ప సర్జరీ చేయించుకొని ఇంటికి రావడం జరిగింది. విషయం తెలుసుకున్న కాంగ్గ్రెస్ నాయకులు, మాజీ డిసిసిబీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొండూరు సుధాకర్‌లు నాగ ప్రసాద్ స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థిని అడిగి తెలుసుకున్నారు. వారి వెంట కాంగ్రెస్ మండల నాయకులు కేసర శ్రీనివాసరెడ్డి, అలుగోజు చిన్న స్వామి, కొంగా దామోదర్‌రావు, గూడూరు మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# నేరాలు-దారుణాలు

# వైరా పోలీస్‌స్టేషన్‌ను పరిశీలించిన సిఐ సాగర్



***వైరా,జులై20,ప్రభాతవార్త:***

వైరా సిఐగా బాధ్యతలు స్వీకరించిన ఎన్.సాగర్ గురువారం వైరా పోలీస్‌స్టేషన్‌ను పరిశవీలించారు. ఈ సందర్భంగా స్టేషన్‌కు వచ్చిన సిఐ సాగర్ స్టేషన్ మొత్తాన్ని ఎస్సై మేడా ప్రసాద్‌తో కలిసి తిరిగి ప్రతి రూమ్‌ను పరిశీలించారు. అనంతరం పోలీస్ సిబ్బందితో సిఐ సాగర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన ప్రతి ఫిర్యాదుదారునికి సిబ్బంది జవాబుదారిగా ఉండి విషయాలను క్షుణ్ణంగా తెలుకొని సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ప్రతిఒక్కరితో ఫ్రెండ్లీగా ఉంటూ సమస్యలను పరిష్కరిస్తూ క్రైమ్ రేట్‌ను తగ్గించే విధంగా విధి నిర్వహణలో ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై, పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై మేడా ప్రసాద్




***వైరా,జులై20,ప్రభాతవార్త:***

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైరా ఎస్సై మేడా ప్రసాద్ అన్నారు. గురువారం సైబర్ నేరాలపై అవగాహన సదస్సును ఎస్సై మేడా ప్రసాద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు గుర్తుతెలియని వ్యక్తుల నుంచి ఫోన్‌కాల్స్ వచ్చినప్పుడు మీ సెల్‌కు వచ్చిన ఓటిపి నెంబర్‌లు గాని, బ్యాంకు అకౌంటు నెంబర్‌లు గాని, ఆధార్ నెంబర్‌లు గాని ఇతరులకు చెప్పవద్దని, అదేవిధంగా ఆన్‌లైన్ వ్యాపారాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా యువత సైబర్ నేరాలపై అవగాహన కల్పించడంలో భాగస్వాములు కావాలని ఆయన అన్నారు. కెవైసి పేరుతో అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఫోన్‌కాల్స్‌కు సమాధానాలు ఇవ్వద్దని ఆయన తెలిపారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 నెంబర్‌కు డయల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై వెంకటనారాయణ, కానిస్టేబుల్ బాల్యా, పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాల పట్ల తస్మాత్ జాగ్రత్త

## విద్యుత్ వైర్లు తెగిన, కరెంటు స్థంబాలు విరిగిన వెంటనే సమాచారాన్ని తెలియజేయండి

***కామేపల్లి, జూలై 20 ప్రభాతవార్త:***



కామేపల్లి మండలంలో భారీ వర్షాలు కురుస్తున్నందున ఈదురు గాలులకు ఎక్కడైనా విద్యుత్ వైర్లు తెగిన, స్తంబాలు విరిగిన వెంటనే సమీప సబ్ స్టేషన్‌కు లేదా టోల్ ఫ్రీ నెంబర్‌లకు ప్రజలు సమాచారం తెలియజేయాలని కామేపల్లి మండలం కొత్త లింగాల ట్రాన్స్‌కో ఏఈ ఎన్. శ్రీనివాసులు గురువారం కోరారు. కామేపల్లి సబ్ స్టేషన్... 9492462242, కొత్త లింగాల.... 9491075319, ముచ్చర్ల... 7382633843, పొన్నెకల్... 8332989180, టోల్ ఫ్రీ... 18004250028, 1912లను సంప్రదించాలని కోరారు. విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ముడిక శ్రీనివాస్, శంకర్, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల నిరసన

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:

ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రెండవ దశ పోరాట కార్యక్రమంలో భాగంగా గురువారం భద్రాచలం డివిజన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భద్రాచలం సబ్ కలెక్టర్ వారి కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ .. ప్రతినెల మొదటి తేదీకే అన్ని జిల్లాలకు పెన్షన్లు ఇవ్వాలని, బకాయిపడ్డ రెండు డిఆర్ వాయిదాలను వెంటనే ప్రకటించాలని, జూలై 1 నుండి వర్తించినట్లు పే రివిజన్ కమిషన్ వేయాలని, ఐఆర్ ప్రకటించాలని, ఈహెచ్ఎస్ స్కీము కింద ఎలాంటి కంట్రిబ్యూషన్ లేకుండా హెల్త్ కార్డులపేయ కార్పోరేట్ ప్రైవేట్ హాస్పిటల్‌లో ఉచిత వైద్యం అందించాలని, గరిష్ట పరిమితి తొలగించాలని, ఫ్రీ మెడికల్ ఇన్సూరెన్స్ స్కీము అమలు చేయాలని, రిటైర్ అయిన తర్వాత తదుపరి ఉద్యోగంలో ఉన్న



సమయంలో అన్ని హెల్త్ కార్డులను ఆరోగ్యశ్రీయే అప్డేట్ చేయాలని, అన్ని జిల్లాలో వెల్నెస్ సెంటర్లను ఏర్పాటు చేసి పటిష్ట పరచాలని, వెల్నెస్ సెంటర్లలో నిష్ణాతులైన స్పెషల్ డాక్టర్లను, శాశ్వత సిబ్బందిని నియమించి వైద్యం అందించాలని, ఉచితంగా అన్ని రకాల టెస్టులు చేయాలని, సరిపడా మందులను ఉచితంగా అందజేయాలని, కమ్యూటేషన్ వాల్యూ ఆఫ్ పెన్షన్ రీస్టోర్ కాలాన్ని 15 సంవత్సరాల బదులుగా 12 సంవత్సరాలకు కుదించాలని, ఈఈ కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను మెడికల్ రీయింబర్స్మెంట్ బిల్లులను మూడు నెలలలోపు వెంటనే చెల్లించాలని, పెన్షనర్లు పొందేది జీవన భృతికావున పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దు చేయాలని తదితర 15 సమస్యలతో కూడిన మెమోరాండమును ఆల్ పెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు చల్లగుళ్ల నాగేశ్వరరావు, ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ ప్రధాన కార్యదర్శి కెవిఎల్‌వి ప్రసాద్, సుబ్బయ్య చౌదరి, సంపన సత్యనారాయణల ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం భద్రాచలం ఆర్డిఓ రత్నకుమారికి మెమోరాండం సమర్పించి మా సమస్యలు పరిష్కరించేలా రాష్ట్ర ప్రభుత్వాము ముఖ్య కార్యదర్శి ఏ.శాంతకుమారి ఐఏఎస్‌కి పంపించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సుబ్బయ్య చౌదరి, మాదిరెడ్డి రామ్మోహనరావు, రాజబాబు, ఏటకాని సత్యనారాయణ, బందు నరసింహారావు, టి.దాసు, చుక్క రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**-రౌండ్ టేబుల్ సమావేశంలో**

**అఖిలపక్ష నాయకులు డిమాండ్**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



గ్రామపంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగ, కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు అఖిలపక్ష నాయకులు మద్దతు పలుకుతూ గురువారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీయం పార్టీ భద్రాచలం నియోజకవర్గ కో.కన్వీనర్ కారం పుల్లయ్య, టీడీపీ మండల అధ్యక్షుడు కొమరం దామోదర్‌రావు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లంకా శ్రీనివాసరావు, ప్రజాపంద నాయకుడు సాయన్న, బీఎస్పీ మండల అధ్యక్షుడు సింహాద్రి, యూనియన్ కార్యదర్శి తోకల రమేష్, తదితరులు పాల్గొని మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పనిచేస్తున్న కార్మికులు సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, కార్మికులందరికి వేతనాలు పెంచాలని, మినిమం బేసిక్ రూ.19వేలు వేతనంగా చెల్లించాలని, జీవో నెంబర్ 15 సవరించాలని, మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, కార్మికులు మరణిస్తే రూ.10లక్షలు నష్టపరిహారం చెల్లించాలని నాయకుడు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీయం పార్టీ సీనియర్ నాయకుడు మర్మం చంద్రయ్య, పిలకా వెంకటరమణారెడ్డి, కొర్సా చిలకమ్మ, కెల్లా వేణుగోపాల్, గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు కాక కన్నప్ప, రాజు, తోకల నరేష్, కల్లూరి వెంకటేష్, కుంజా నర్సింహారావు, అవకా జంపన్న, రామకృష్ణ, భవాని, సునీత, రాధాకృష్ణ, కన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ మహిళలకు స్వయం ఉపాధి ఎన్నికల స్టంటే

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఖాన్**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



మైనార్టీ మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మైనార్టీ మహిళలకు 20వేల కుట్టు మిషన్లు ఇవ్వనుండి అనడంపై వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్ మాట్లాడుతూ.. ఇది కేవలం ఎన్నికల స్టంటే అని, పదేళ్లలో లేని మైనార్టీ మహిళలకు స్వయం ఉపాధి ఇప్పుడు గుర్తుకొచ్చిందా సీఎంకే అని, 60 లక్షల ముస్లిం మైనార్టీ జనాభా, 16 శాతం ఓట్ బ్యాంక్, 40 లక్షల కుటుంబాలు ఉన్న ఈ రాష్ట్రంలో మీరు ఇచ్చే 20వేల కుట్టు మిషన్లు ఏ కోణంలో సరిపోతాయి ఒకసారి రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన చేయాలని, మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పి రెండోసారి అధికారంలోకి వచ్చి మీరు ఇచ్చిన వాగ్దానం మరిచిపోయారా, ముందు మీరు మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ అమలు చేయదని అన్నారు. మీ అబద్దాల వాగ్దానాలతో, మీ గారడితో మూడవసారి అధికారంలోకి రావాలని చూస్తున్నారని, ఇక మీ ఆటలు సాగవ్ అని, ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారని, మీరు ఇక తట్ట బుట్ట సదురుకొని ఫామ్ హౌస్‌కె అంకితం అవ్వాల్సిందే అని విమర్శించారు.

## గోదావరి వరద ముంపు నుండి సుభాష్ నగర్ కాలనీని రక్షించాలి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:



భద్రాచల పట్టణంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వానకు గోదావరి పెరుగుతూ 42 అడుగులకు చేరుకుందని గోదావరి వరదల వలన సుభాష్ నగర్ కాలనీ ముంపుకు గురయ్యే అవకాశం ఉందని సీపీఐ సుభాష్‌నగర్ శాఖ కార్యదర్శి మారెడ్డి గణేష్ అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. గత ఏడాదిలో వచ్చిన గోదావరి కారణంగా భద్రాచల పట్టణంలో ఉన్న సుభాష్ నగర్ కాలనీ అంతట ఆ గోదావరి వరదల్లో చిక్కుకుపోవడం జరిగింది. అదేవిధంగా గత రెండు రోజులూ కురుస్తున్న వానకు గోదావరి పెరుగుతూ సుభాష్ నగర్ కాలనీ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుందని గోదావరి 42 అడుగులకు వచ్చినప్పటికీ స్థానిక అధికారులు కాలనీని గానీ, కాలనీ ప్రజలను గాని పట్టించుకున్న పరిస్థితి కనబడటం లేదని తక్షణమే స్థానిక అధికారులు ఎమ్మార్వో సబ్ కలెక్టర్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు బాధ్యత తీసుకొని సుభాష్ నగర్ కాలనీ, ప్రజలను రక్షించాలని అన్నారు. గత ఏడాదిలో గోదావరి వరదల కారణంగా సుభాష్ నగర్ కాలనీ ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారని, అలాంటి పరిస్థితి మళ్లీ రాకుండా కరకట్ట ఎత్తును పెంచి లీకేజీ రాకుండా భద్రావలం ప్రాంత ప్రజలను రక్షించే వైపుగా ప్రభుత్వం బాధ్యత తీసుకొని పనిచేయాలని అన్నారు.

## శ్రీ సరస్వతి శిశు మందిర్‌లోని విద్యార్థులకు వైద్యపరీక్షలు

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:

శ్రీ సరస్వతి శిశు మందిర్ అవాస విద్యాలయంలో 75 మంది విద్యార్థులకు వికాస తరంగిణి, ఆరోగ్య వికాస్ వారి సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఇంగ్లాండ్ నుంచి విచ్చేసిన డాక్టర్, భద్రాచలంకు చెందిన ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పిన్నింటి రాజశేఖర్ లు వైద్య పరీక్షలు నిర్వహించి, పిల్లలకు ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి ముఖ్య సమన్వయ కర్త పిన్నింటి కమల, జీయర్‌మట్ అధ్యక్షులు గట్టు వెంకటాచార్య, ఆరోగ్య, యువ వికాస్ సమన్వయ కర్తలు డాక్టర్ జయభారతి, చారుగుళ్ల శ్రీనివాస్, అన్నపూర్ణ, ప్రధాన ఆచార్యులు గీత, శిశుమందిర్, భోధనా సిబ్బంది, భోదనేతార సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ నిర్లక్ష్యం ఫలితం రామాలయం పరిసర ప్రాంతాల ముంపు

**-తక్షణమే స్లూయిజుల వద్ద పెద్ద**

**మోటార్లు ఏర్పాటు చేయాలి: సిపిఎం**

భద్రాచలం,క్రైం, ప్రభాతవార్త:

ప్రభుత్వ నిర్లక్ష్యం ఫలితంగా రామాలయం పరిసర ప్రాంతాలు ముంపుకు గురైయ్యాయని, ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ తక్షణమే పెద్ద మోటార్లు ఏర్పాటు చేసి, వర్షపు నీటిని డంపింగ్ చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ముంపు ప్రాంత ప్రజలు ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డిఓ రత్నకళ్యాణికి రామాలయం పరిసర ప్రాంత ప్రజలను రక్షించాలని వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి గద్దం స్వామి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డిలు మాట్లాడుతూ.. సిపిఎం పార్టీ భద్రాచలం పట్టణంలోని ముంపు ప్రాంతాలలో ఈనెల 7, 8 తేదీలలో పాదయాత్ర



నిర్వహించి, ముంపు నంఉడి భద్రాచలాన్ని రక్షించాలని ముందస్తు చర్యలు చేపట్టాలని హెచ్చరించినప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, ఫలితంగా నేడు ముంపు ప్రాంతాలు ముంపుకు గురవుతున్నాయని విమర్శించారు. గత సంవత్సరం 1000 కోట్లు ప్రకటించిన ముఖ్యమంత్రి ఒక్క పైసా కూడా మంజూరు చేయలేదని వారు దుయ్యబట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు మీనమేషాలు లెక్కపెట్టకుండా గోదావరి వరద ముంపు నుండి భద్రాచలం పరిసర ప్రాంతాలను కాపాడడం కోసం సత్వరమే చర్యలు చేపట్టాలని, రామాలయం విస్తా కాంప్లెక్స్ ముంపుకు గురికాకుండా గత సంవత్సరం మాదిరిగా సింగరేణి, బిపిఎల్ వారి సహకారంతో పెద్ద మోటార్లు ఏర్పాటు చేయాలని, అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు భీమవరపు వెంకటరెడ్డి, పట్టణ కమిటీ సభ్యులు ఎస్.రామకృష్ణ, సీనియర్ నాయకులు ధనకొండ రాఘవయ్య, శ్రీనివాస్, ముంపు బాధిత ప్రజలు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆమడ దూరంలో తిమ్మినేనిపాలెం

## -చినుకు పడితే వీధులన్నీ చిత్తడి చిత్తడే...-ప్రధాన రహదారితో పాటు దళిత కాలనీ రోడ్లన్నీ అస్తవ్యస్తం -నడవాలంటేనే నరకయాతన ఉందంటూ ఆవేదన- పట్టించుకోని అదికారులు, ప్రజా ప్రతినిధులు

**చింతకాని, జూలై 20, ప్రభాతవార్త :**
గ్రామంలో రాజకీయాలు చేయాలంటే ఒంటి కాలుపై లేసే నాయకులు కోకోల్లాలు . కానీ ఏం లాభం దశాబ్ద కాలం నుంచి గ్రామంలో 3పువ్వులు 8కాయలుగా రాజకీయ వర్గ విభేదాలు



మెండుగా పదిలం చేసుకున్నారు. కానీ గ్రామం అభివృద్ధికి సహకరించే నాధుడే కరువయ్యారు. పల్లెలన్నీ పరిపూర్ణంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో పల్లె ప్రణాళిక, పల్లె ప్రగతి వంటి బృహోత్తర పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి నిధులు కేటాయించిన గానీ అబివృత్తికి ఆమడ దూరంలో తిమ్మినేనిపాలెం గ్రామం ఉందంటే చరిత్రలో నిలిచిపోనుందనటంలో సందేహం లేదు. రాజకీయ చైతన్యం కలిగినటువంటి గ్రామంలో పరిపాలనను కొనసాగించే నాయకలు ఎందరు ఉన్నా కానీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న విధంగా గ్రామం వీధులన్నీ బురదమయంగా మారి ఎక్కడ నీళ్ళు అక్కడే... చెరువులను తలపిస్తున్న దుస్థితి నెలకొంది. తిమ్మినేనిపాలెం గ్రామంలోచిన్న. చినుకు పడితే చాలు రోడ్లన్ని చిత్తడి చిత్తడిగా మారడమే కాకుండా ప్రజలు నడవాలంటే ప్రాణాలు అరిచేతులలో పెట్టుకుంటున్నారు. గ్రామంలో ప్రధాన రహదారితో పాటు ధళిత కాలనీ రోడ్లన్నీ బురదమయంగా మారడంతో నడవాలంటే నరకయాతన పడే దుస్థితి నెలకొందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ వాడలు అభివృద్ధికి నోచుకోవడం లేదని వారు తెలిపారు. మండలంలో గ్రామాలన్నీ ఎంతో అభివృద్ధి చెందితే తిమ్మినేని పాలెం గ్రామం మాత్రం అభివృద్ధి చెందటానికి ఇంకోక పదేళ్ళు పట్టే అవకాశం లేకపోలేదని అనిపిస్తుంది. మండలాన్ని సైతం శాసించే నాయకలు గ్రామంలో ఉన్నా గాని గ్రామ అభివృద్ధి చెందకపోవడం పలువురిని విస్మయానికి గురించేస్తుంది. మండలానికి అతి సమీపంలో ఉన్నతిమ్మినేనిపాలెం గ్రామం ఇంత



దయనీయమైన దుస్థితి నెలకుందంటే ప్రజా ప్రతినిధులు అదికారులు ఆలోచించాలని గ్రామస్తులు మొరపెట్టుకుంటున్నారు. ఎప్పుడు వర్షాకాల సీజన్ మొదలైనప్పుడు గ్రామంలో ఉన్న ప్రధాన సెంటర్‌లో నుంచి డ్రైనేజీలలో బుర్రలు మూసుకుపోయి ఇండ్లలోకి రోడ్లపైకి నీళ్ళు చేరి చెరువులను తలపించిన పరిస్థితులు గతంలో లేకపోలేదు. అంతే కాకుండా గ్రామంలో 10రోజులు నీళ్ళు వస్తే మరో 10 రోజులు నీళ్ళు



బంద్ కావడం ఆనవాయితీగా మారిందని పలువురు పేర్కొన్నారు. ఇదేమిటని గ్రామస్తులు అడిగితే పైపులు పగిలిపోవడం జరిగిందని కొందరు కరెంటు సప్లై కావటం లేదని ఇలా ప్రజా ప్రతినిధులు, అధికారులు మాయమాటలు చెఇప్ప కాలయాపన చేస్తున్నారు. తప్ప శాశ్వత మైనటువంటి పరిష్కారం చూపటం లేదని వాళ్ళు అన్నారు. గ్రామ అభివృద్ధికి సహకరించుకోగాపోగ రాజకీయ వర్ష విభేదాలతో నిత్య కళ్యాణం పచ్చ తోరణంల ఆదిపత్య పోరు, వర్గ విబేదాలు బగ్గు మంటాయి. గాని గ్రామ అభివృద్ధినాయకుడే లేదని పలువురు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో ప్రజలు ఎదర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించి అభివృద్ధికి సహకరించాలని పలువురు గ్రామస్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# సైడ్‌డ్రైనేజీలు లేక రోడ్లపై నీరు నిలుస్తుంది

**మహబూబాబాద్, జూలై20, ప్రభాతవార్త**
గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు సైడ్‌డ్రేనేజి లేని ప్రాంతాలలో నీరు రోడ్లపైకి వస్తుంది. ముఖ్యంగా పట్టణంలోని టౌన్ పోలీస్‌స్టేషన్ పక్కన డాక్టర్ మురళీనాయక్ ఆసుపత్రి ఎదురుగా ఉన్న రోడ్డుకు సైడ్ డ్రైనేజి కాలువలు లేకపోవడంతో నీరంతా రోడ్లపైకి రావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. చుట్టుప్రక్కల ఇళ్లలో నివసిస్తున్న వారికి దుర్వాసన రావడం, దోమల పెరిగి వాటితో రకరకాల వ్యాదుల బారిన పడుతున్నామని వారు ఆరోపిస్తున్నారు.



రోడ్డుకూడా గుంతలుగా ఉండడంతో కొద్దిపాటి వర్షానికే రోడ్డుపై బారీగా నీరు వస్తుందని వారు అంటున్నారు. ఆసుపత్రికి వచ్చే పెషంట్‌లకు ఈ నీటి కాలువల వలన దుర్వాసనతో రోగాలు మరింత పెరిగిపోతున్నాయని, రోగాలతో ఆసుపత్రికి వస్తే ఇక్కడి పరిస్థితితో అగమ్యగోచరంగా తయారైందని భయాందోళనలు బిక్కుబిక్కుమంటూ ఉంటున్నామని పెషంట్‌లు ఆరోపిస్తున్నారు. ఇటు పక్క ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయం, అటుపక్కన తహశీల్దారు కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న రోడ్డు పరిస్థితి ఇలా ఉంటే ఇక కాలనీల రోడ్ల పరిస్థితి చెప్పనక్కర్లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇకనైనా అధికారులు చొరవతీసుకొని సంబందిత రోడ్లలో ఉన్న నీటిని తొలగించి ఆ ప్రాంతాలలో సైడ్‌డ్రైనేజిలు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

# రేవంత్‌రెడ్డి రైతు వ్యతిరేకి : మంత్రి సత్యవతిరాథోడ్

**మహబూబాబాద్, జూలై20, ప్రభాతవార్త**
పిసిసి రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తన స్థాయిని మించి మాట్లాడుతున్నాడని రాష్ట్ర స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. గురువారం మున్సిపాలిటి కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. రైతులకు 24గంటల విద్యుత్ అవసరం లేదని రేవంత్ మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ఇప్పుడే ఇలాగా మాట్లాడుతున్నాడంటే రేపు అధికారంలోకి వస్తే రైతుల పరిస్థితి ఎలా ఉండబోతుందో ప్రజలు తెలుసుకోవాలన్నారు. అందుకే కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మొద్దని ప్రజలకు సూచించారు. ఆనాటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి తెలంగాణ వస్తే తెలంగాణ ప్రజలు చీకట్లో బ్రతుకాల్సి వస్తుందని అన్నారని అందుకే ఇప్పుడు కిరణ్‌కుమార్ రెడ్డికి ఏ గతి పట్టిందో ఇప్పుడు రేవంత్‌రెడ్డికి కూడా అదే గతి పడుతుందని ఎద్దేవా చేశారు. రాష్ట్రముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణలో 24గంటల ఉచిత కరెంట్ ఇస్తున్నారని కొనియాడారు. రాబోయే ఎన్నికల్లో రైతులే కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

**-వర్షాలతో ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నాం:మంత్రి**

ఉమ్మడి వరంగల్ జిల్లాలో కురుస్తున్న వర్షాలకు లొతట్టుప్రాంతాలలో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకున్నామని మంత్రి సత్యవతిరాథోడ్ తెలిపారు. ఇప్పటికే ఎన్‌డిఆర్ బృందాలను జిల్లాకు రప్పించినట్లు తెలిపారు. ప్రతిరోజు ఆయా జిల్లాల కలెక్టర్‌లతో మాట్లాడి



ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకుంటు న్నామన్నారు. వ్యవసాయ పనులకు వెళ్లే వారు, చాపల వేటకు వెళ్లేవారు తాత్కా లికంగా తమ పనులను ఆపివేయాలని సూచిం చారు. ప్రజలు ఎవరై అద్దైర్యపడొద్దని వారికి అన్నివిదాలుగా అండగా ఉంటామని హామి ఇచ్చారు.




## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**మహబూబాబాద్ రూరల్, జూలై20, ప్రభాతవార్త**
గత 15రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న డిమాండ్ చేశారు. గురువారం సమస్యలు పరిష్కరించాలని బస్టాండ్‌సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్మికులు కోరే కొర్కెలు గొంతెమ్మ కొర్కెలు కావని పెరిగిన నిత్యవసర ధరలకు అనుగుణంగా కనీస వేతనంగా రూ.26వేలు ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ప్రతి వ్యక్తికి రూ.10లక్షల ప్రమాధబిమా కల్పించాలన్నారు. ఇప్పటికైనా తక్షణమే గ్రామపంచాయతీ కార్మికులను పిలిచి రాష్ట్రప్రభుత్వం తక్షనమే చర్చలు జరుపాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే కాలంలో పెద్దఎత్తున కార్మికులను సమీకరించి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ధర్మారపు సుధాకర్, అశోక్, వీరన్న, వెంకన్న, విజయేందర్, మునేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆపద్బాంధవుడు సిఎం కేసీఆర్



**మరిపెడ, జూలై20, ప్రభాతవార్త**
ముఖ్యమంత్రి కేసీఆర్ ఆపదలో ఉన్న నిరుపేదలకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల ద్వారా ఆదుకొని ఆపద్భాంధవునిగా నిలిచారని ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు అన్నారు. గురువారం మండలంలోని తండధర్మారం గ్రామంలో గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న టి.ధర్మ, గుగులోతు మని, రంగమ్మలకు ఎమ్మెల్యే సహకారంతో అందించిన సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆమె చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేదల పాలిటపెన్నిదిలా మారిందన్నారు. ఎంతోమంది అనారోగ్యాల బారిన పడి ఆసుపత్రులపాలై డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్న వారికి ఆర్థికంగా ఆదుకొని చేదోడు వాదోనిగా నిలుస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు. ఈ అవకాశాలన్నింటిని అర్హులందరు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా స్థిరపడాలని కోరారు. ఈ చెక్కుల పంపిణీలో మాజీ ఎంపిపి గుగులోతు వెంకన్న, సర్పంచ్ లక్ష్మిలక్‌పతి, బిక్కునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

**మరిపెడ, జూలై20, ప్రభాతవార్త**
గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మున్సిపాలిటి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమీషనర్ ఎ.రాజు కోరారు. గురువారం మాట్లాడుతూ.. రానున్న రెండు, మూడు రోజుల్లో భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున శిథిలావ స్థలో ఉన్న ఇళ్లు, గొడలు ఉంటే రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఏకలవ్య ఫొన్‌నెంబర్: 766087 1048, విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలిగితే పి.సంపత్ 7207995874, నీటిసరఫరాలో అంతరాయం ఏర్పడితే మేనేజర్ మురళి 8328390253, పారిశుద్ధ్య సేవలో అంతరాయం కలిగితే శానిటరి ఇన్‌స్పెక్టర్ 9494315607, పురపాలక సంఘం కార్యాలయం హెల్ప్‌లైన్ నెంబర్ 9494315607లను సంప్రదించవచ్చున్నారు.






## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## శ్రీదత్తశేషసాయిబాబా వారి మందిరంలో ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న శ్రీదత్తశేషసాయిబాబా వారి మందిరంలో గురువారం బాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవతో పూజలు ప్రారంభం అయ్యాయి. బాబా వారికి నూతన వస్త్రంలతో అలంకరించి పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన బాబా వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు వీటీవీ రమణారావు, ఆలయ కమిటీ సభ్యులు కెల్లా శేఖర్, బైరెడ్డి జయవెంకటరమణ, బైరెడ్డి సీతారామారావు, కెల్లా వేణుగోపాల్, కెల్లా సతీష్, పలువురు గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## ఎడతెరిపి లేని వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్ఐ రతీష్

ఆళ్లపల్లి ప్రభాతవార్త:

వర్షాకాలం కారణంగా గత మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడంతో వాగులు వంకలు దాటి అవతల ఉన్న గ్రామాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రతీష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో బోడాయికుంట, కర్నెగూడెం, చంద్రాపురం పాతూరు, కొత్త సీతానగరం గ్రామాలలో ఉండే వాగులను పరిశీలించారు. వాగులు వంకల కారణంగా రాకపోకలకు ఇబ్బందికరంగా ఉంటుంది కాబట్టి ప్రజలు అత్యవసర పరిస్థితులలో నిత్యవసర సరుకులకు సామాన్లకు రావాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. వాగులు దాటి రావాల్సి ఉంటుంది. కాబట్టి అసలు తగ్గుముఖం పట్టేంతవరకు వాగులు, వర్రెల దాటకుండా అప్రమత్తంగా ఉండాలని, జాగ్రత్తలు పాటించాలని, వర్షాలు కురవడంతో వర్షాధారణకు ప్రజలు వాగులలో, చెరువులలో చేపలు కోసం వెళ్లవద్దని, గర్భిణీలు, బాలింతలు, వితంతువులు, దివ్యాంగులు వాగులు వర్షానికి వరదలై పారుతున్నందున వారిని ముందుగానే బంధువుల ఇండ్లలో ఉంచాలని వారు అన్నారు. మూడు రోజులుగా ఎడతెరిపి అప్రమత్తంగా ఉండాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకట్, హెడ్ కానిస్టేబుల్ కృష్ణమూర్తి, కానిస్టేబుల్స్ శ్రీనివాస్, పాల్గొన్నారు.

# పర్ణశాల వద్ద పరవళ్ళు తొక్కుతున్న గోదావరి

**-పర్ణశాల, దుమ్ముగూడెం వద్ద పెరిగిన గోదావరి నీటి మట్టం**

**-దుమ్ముగూడెం మండలంలో జలకళ సంతరించుకున్న పలు చెరువులు**

**-బైరాగులపాడు - సున్నంబట్టి గ్రామాల మధ్య ప్రధానరహదారిపైకి చేరిన వరదనీరు**

**-గోదావరి నీటి ప్రవాహానికి మునిగిన సీతమ్మసాగర్ కాపర్‌డ్యాం**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :







ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి నదిలో నీటిమట్టం అంతకుఅంతకు పెరుగుతుంది. దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల, దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద గోదావరి పరవళ్ళు తొక్కుతుంది. గురువారం సాయంత్రం దుమ్ముగూడెం హెడ్‌లాక్స్ వద్ద 22 అడుగులకు గోదావరి నీటిమట్టం చేరింది. గత రెండు రోజులుగా దుమ్ముగూడెం మండలంలో కురిసిన భారీ వర్షాలకు అనేక వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. మండల పరిధిలోని ఛత్తీస్‌ఘడ్ సరిహద్దున ఉన్న తాటివారిగూడెం గ్రామం వద్ద ఉన్న చిన్నగుబ్బలమంగి ప్రాజెక్టుకు భారీగా వరద నీరు చేరడంతో ప్రాజెక్టు పూర్తిగా నిండి అలుగు పోసుకుంది. అలాగే మండలంలోని పలు చెరువులు జలకళను సంతరించుకున్నాయి.

**-గోదావరి నీటి ప్రవాహానికి మునిగిన సీతమ్మసాగర్ కాపర్‌డ్యాం :** దుమ్ముగూడెం వద్ద గోదావరి నదిపై రాష్ట్ర ప్రభుత్వం సీతమ్మసాగర్ ప్రాజెక్టును చేపట్టింది. ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం గోదావరి నదిలో వేసిన కాపర్ డ్యాం గోదావరి వరద ఉధృతికి పూర్తిగా మునిగిపోయింది. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి నీటి ప్రవాహం ఎక్కువై క్యాపర్ డ్యాం పూర్తిగా గోదావరి నీటిలో మునిగింది. ఇంకా రెండు, మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయనే వాతావరణ హెచ్చరిక నేపథ్యంలో గోదావరి పరివాహక నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

# అమరుల సంస్మరణ వారాన్ని గ్రామగ్రామన జరపండి

**-సీపీఐ(మావోయిస్టు) చర్ల - శబరి ఏరియా కమిటీ కార్యదర్శి అరుణ**

చర్ల, ప్రభాతవార్త :

జూలై 28 నుండి ఆగష్టు 3 వరకు అమరుల సంస్మరణ వారాన్ని గ్రామగ్రామాన జరుపండి అంటూ భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) చర్ల – శబరి ఏరియా కార్యదర్శి అరుణ పేరిట గురువారం పత్రికలకు లేఖ విడుదల చేశారు. భారతవనిలో బ్రాహ్మణీయ మనువాద దోపిడి వ్యవస్థ నిర్మాణ లక్ష్యంతో ప్రజలపై బిజేపీ ప్రభుత్వం కొనసాగిస్తున్న విప్లవ ప్రతిఘాతుక సూరజ్ కుండ్ వ్యూహాత్మక దాడిని ప్రజా పోరాటాలను తీవ్రం చేసి ఓడించండి అంటూ పిలువునిచ్చారు. దేశంలో ఉడలు దిగిన రివిజనిజాన్ని బద్దలు కొట్టి దీర్ఘకాలిక ప్రజా యుద్ధ విప్లవ పంథాను రూపొందించిన భారత విప్లవ మహా నాయకులు, మన పార్టీ నిర్మాతలు, ఉపాధ్యాయులు కామ్రేడ్ చారుమజుందార్, కామ్రేడ్ కన్హయ్ చటర్జీలు చూపిన మార్గంలో ప్రజల్ని సంఘటిత పరుస్తున్న తరుణంలో కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్న నిర్బంధకాండ అయిన ఆపరేషన్ సమాధాన్ -ప్రహార్ వ్యూహాత్మక సూరజ్ కుండ్ దాడిని ప్రజల సంఘటిత శక్తితో ఎదిరిస్తూ ఓడిస్తూ



నేలకొరిగిన విప్లవ వీరులకు జోహార్లు అర్పించాలంటూ పిలుపునిచ్చారు. 2022 జూలై 28 నుండి 2023 జూలై 28 వరకు సంవత్సర కాలంలో 100మందికి పైగా విప్లవ కారులు అమరులయ్యారని, నిస్వార్ధంగా తమ కుటుంబాన్ని, భార్య పిల్లల్ని, బంధుమిత్రులను వదిలేసి తమ జీవితాన్ని ప్రజల కోసం అంకితం చేసి ఒక మనిషిని మరో మనిషి దోచుకోలేనటువంటి, అసమానతలు లేని వర్గాలు, వ్యక్తిగత అస్తి లేనటువంటి ఎలాంటి బేధాలకు తావు లేనటువంటి, సమ సమాజ స్థాపన కోసం అమూల్యమైన ప్రాణాలను అర్పించిన వీరయోధులు, వీరవనితల జ్ఞాపకాలను నెమరేసుకుందాం, ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అమరుల సంస్మరణ వారాన్ని విప్లవ పట్టుదలతో పాటించాలని పిలువునిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఎజెండా అయిన బ్రాహ్మణీయ మనువాద దోపిడి వ్యవస్థను నిర్మించడానికై తన అధికార శాఖయైన బిజేపీ గత 9 సంవత్సరాలుగా దేశాన్ని శాసిస్తూ కోర్టులను, జైళ్ళు సీబీఐ, ఈడీ, ఎన్ఐఏ ఉపా (యుఏపీఏ) లాంటి సంస్థల్ని, క్రూరమైన చట్టాలను ఉపయోగించి ప్రశ్నించే వాళ్ళని, హక్కుల కోసం ఉద్యమించే ప్రజలను, ప్రతిపక్షాలను విప్లవోద్యమాన్ని జాతుల పోరాటాలను అణిచివేస్తున్నాయని, రాష్ట్రంలో కేసిఆర్ ప్రభుత్వం తన తొమ్మిదేండ్ల కాలంలో రైతుల, కార్మికుల, ఉద్యోగుల, విద్యార్థుల, ఉపాధ్యాయుల, పోడు భూమి పట్టాల ఆదివాసీల, దళితుల, మహిళల సమస్యలను పరిష్కరించకుండా వారి పోరాటాలను, విప్లవోద్యమాన్ని అణిచివేస్తుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను, ప్రజా ఉద్యమాల్ని, విప్లవోద్యమాలపై కొనసాగిస్తున్న ఫాసిజాన్ని ఓడించాలని, అందుకై దీర్ఘకాలిక ప్రజాయుద్ధంగా చేరండంటూ, నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయాలంటూ ఇదే అమరులకు ఇచ్చే నిజమైన నివాళి అని ఆ లేఖలో పేర్కొన్నారు.

# బీసీలకు రాజ్యాధికారంలో వాటా ఇవ్వాలి

**- బీసీలకు 60 సీట్లు ఇచ్చే ఏకైక పార్టీ బీఎస్పీ**

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**



పాల్వంచ, జూలై 20 - ప్రభాతవార్త: రాష్ట్రంలో బీసీ కులవృత్తుల వారికి లక్ష రూపాయల రుణ సహాయం అంటూ కేసీఆర్ కొత్త నాటకానికి తెరలేపారని, బీసీలకు కావాల్సింది రాజ్యాధికారంలో వాటా అని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. జనాభాలో 50 శాతానికి పైగా బీసీలు ఉంటే కేవలం 23 మంది మాత్రమే ఎమ్మెల్యేలు ఉండటమేంటని ప్రశ్నించారు. బీసీలకు జనాభా నిష్పత్తి ప్రకారం అసెంబ్లీ స్థానాలు కేటాయించడంలో ఆదిపత్య పార్టీలు విఫలమయ్యారని విమర్శించారు. సుమారు మూడు లక్షల కోట్ల రాష్ట్ర బడ్జెట్‌లోచేతి, కుల వృత్తుల అభివృద్ధికి కేవలం వంద కోట్లు కేటాయించచడమంటే బీసీలను మరోసారి మోసం చేయడమేనన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కారోనపరేషన్ రుణాలు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని, దళితబందు, బీఆర్ఎస్ బందుగా మారిందని ఎద్దేవ చేశారు. కోళ్లపూడి ప్రవీణ్‌కుమార్, కేతిని కుమారి, కోలా మల్లికా, ఏడెల్లి మారనతమ్మ, ఆశాలు భూక్యా సరోజ పాల్గొన్నారు.




## వర్ష బాధిత కుటుంబాలను ఆదుకోవాలి: సాబీర్‌పాషా

కొత్తగూడెం, జూలై 20 - ప్రభాతవార్త:



జిల్లాలో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా జిల్లా ఉన్నతాధికారులను కోరారు. ఈ మేరకు గురువారం కలెక్టర్‌కు వినతి పత్రం పంపిన తర్వాత ఆయన మాట్లాడారు. జిల్లాలో భారీగా వర్షాలు కురుస్తున్నాయని, అనేక ప్రాంతాల్లో పేదల ఇండ్లు దెబ్బతిని ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్నారని, గోదావరి పరివాహక ప్రాంతంలో అనేక గిరిజన గ్రామాలు వరద ముంపునకు గురవుతున్నాయన్నారు. ప్రజలు ఇండ్లలో ఉండలేని పరిస్థితులు నెలకొంటున్నాయని, ప్రమాదాలు జరిగే పరిస్థితి ఉండటం వల్ల యుద్ధ ప్రాతిపదికన అన్ని సౌకర్యాలతో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి బాధితులను ఆదుకోవాలని కోరారు. సీపీఐ మండల, పట్టణ కమిటీలు, గ్రామాలు, బస్తీల్లో పర్యటించి వర్ష బాధితులు, నిర్వాసితుల వివరాలు సేకరించి సంబందిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.

## కారుణ్య నియామకాల కోసం ముఖాముఖి

కొత్తగూడెం, జూలై 20 - ప్రభాతవార్త:

సింగరేణి కారోనపరేట్ పరిధిలోని వివిధ డిపార్ట్‌మెంట్‌లలో పనిచేస్తూ మెడికల్ ఇన్‌వాలిడేషన్ అయి కారుణ్య నియామక ఉద్యోగం కోసం ధరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు, వారి వారసులకు జీఎం పర్సనల్ బసవయ్య ఆదేశాల మేరకు గురువారం హెడ్డాఫీస్‌లో ఏజీఎం పర్సనల్ కే.శ్రీనివాసరావు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూ అయిన తర్వాత వైద్య పరీక్షలు నిర్వహించి తదనంతరం వారసులకు కారుణ్య నియామక పత్రాలను అందజేస్తామని అన్నారు. ఉద్యోగం పొందే వారసులకు ఉద్యోగంలో చేరిన తర్వాత ఎటువంటి నాగాలు చేయకుండా క్రమశిక్షణతో కష్టపడి పనిచేస్తూ వృత్తిలో మంచిపేరు తెచ్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం సివిల్ రాజశేఖర్, డీవైపీఎం సుశీల్‌కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ శైలజ, జూనియర్ అసిస్టెంట్ సాయి స్వప్నిల్ తదితరులు పాల్గొన్నారు.



## క్రీడల పాఠశాలలో ప్రవేశాల కోసం జిల్లాస్థాయి ఎంపికలు

కొత్తగూడెం స్పోర్ట్స్, జూలై 20 - ప్రభాతవార్త:

జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో 4,5 తరగతుల విద్యార్థులకు స్పోర్ట్స్ స్కూల్ జిల్లా స్థాయి ఎంపికలను స్థానిక కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించారు. రెండు రోజుల పాటు జరిగిన ఎంపికల్లో వివిధ మండలాల స్థాయిలో ఎంపికైన బాలబాలికలు సుమారు 150 మంది హాజరయ్యారు. వీరిలో నాల్గవ తరగతిలో 10 మంది బాలికలు, 10 మంది బాలురు, 5వ తరగతిలో పది మంది బాలురు, పది మంది బాలికలు జిల్లా నుంచి ఎంపికయ్యారు. జిల్లా స్థాయి నుంచి ఎంపికైన వారికి ఈ నెల 27వ తేదీన హైదరాబాద్‌లోని హమీంపేట స్పోర్ట్స్ స్కూల్‌లో జరిగే రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ స్కూలన సెలక్షన్‌కు హాజరవుతారని జిల్లా యువజన క్రీడల అధికారి సీతారాం తెలిపారు.

## జఫర్‌గడ్‌లో అత్యధిక వర్షపాతం..

జఫర్‌గడ్, జూలై 20 ప్రభాతవార్త :

మండలంలోని గత రాత్రి కురిసిన భారీ వర్షానికి రాష్ట్రంలోనే అత్యధికంగా 95.5మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావడం జరిగిందని మండల తహసీల్దార్ స్వప్న తెలిపారు. గత రెండురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పలు గ్రామాల్లోని రాకపోకలకు అంతరాయం ఏర్పడింది, మండలంలోని శంకర్‌తండా వయా ఘన్‌పూర్ వెళ్లే ప్రధాన అడ్డదారి కొట్టుకపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఉధృతంగా వస్తున్న కాల్ వర్క్‌పై నుంచి వెళ్లుతుండడంతో ఎవరు వెళ్లకుండా ఎస్ఐ శంకర్‌నాయక్ రహదారులకు ఇరువైపులా కంచెలు వేసి అక్కడే ఉండి పర్యవేక్షించారు. మండలకేంద్రంలోని బొడ్డేగూడెం గ్రామంలో గల వ్యవసాయ దారులు వెళ్లే పాతూరులో భారీ వర్షానికి పెద్దబుంగ పడడంతో రాకపోకలు బంద్ అయ్యాయి. మండలంలోని చిన్నచిన్న కుంటలన్నీ నిండిపోవడం జరిగిందని ప్రజలు తెలిపారు. భారీ వర్షాలు రానున్నందున ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే తప్ప బయటకు రావద్దని ఎంపీపీ రడపాక సుదర్శన్, జడ్పీటీసీ బేబి శ్రీనివాస్ కోరారు.

## బీమాతో ధీమాగా ఉండండి

జఫర్‌గడ్, జూలై 20 ప్రభాతవార్త :

బీమా తీసుకుని ధీమాగా ఉండవచ్చునని వరంగల్ జిల్లా పోస్టల్ సూపరింటెండెంట్ నరసింహస్వామి అన్నారు. మండలకేంద్రంలోని పోస్టాఫీసులో బీమా పొందిన చెక్కును లబ్ధిదారునికి అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టాటా ఏఐజీ 399తో బీమా చేయించుకున్నాడని మండలకేంద్రంకు చెందిన బిల్దే హరిశంకర్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందడం జరిగిందన్నారు. ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం లబ్ధిదారునికి వచ్చినటువంటి 32, 647చెక్కును అందించడం జరిగిందన్నారు. ప్రతీ ఒక్కరు తప్పనిసరిగా పోస్టాఫీసులో బీమా చేయించుకఉని కుటుంబానికి ఆసరాగా ఉండవచ్చునని అన్నారు.

## 200 మంది పేద విద్యార్థులకు ఉచిత బస్ పాస్‌లు

**- టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ**

కొత్తగూడెం, జూలై 20 - ప్రభాతవార్త:



నియోజకవర్గంలోని కొత్తగూడెం బస్టాండ్‌లో టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ 200 మంది నిరుపేద విద్యార్థుల కోసం ఉచిత బస్‌పాస్ నిమిత్తం డిపో మేనేజర్ వెంకటేశ్వరరావుకు రూ.10 వేలు నగదును అందించారు. ఈ సందర్భంగా ఎడవల్లి మాట్లాడుతూ... నియోజకవర్గంలో చదువుకోవడానికి విద్యార్థులు చాలా మంది ఉన్నారని, కొందరికీ ఆర్థిక పరిస్థితి బాగో లేదని, అందువల్ల కాలేజీకి రాలేకపోతున్నారని, ఈ విషయాన్ని గమనించి వారి కోసం ఉచితంగా ఈ బస్‌పాసులను అందించడం జరుగుతుందని అన్నారు. రాయల శాంతయ్య, ఆంతోటి పాల్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## టీబీ పేషెంట్లను కలిసిన వైద్యులు

చండ్రుగొండ, జూలై 20 - ప్రభాతవార్త:



చండ్రుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న ఎండీఆర్ పేషెంట్‌ని, సాధారణ టీబీ పేషెంట్లను విజిట్ చేరశారు. పేషెంట్లకు తగు సూచనలు, జాగ్రత్తలు తెలియజేస్తూ మందులు సక్రమంగా వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కనకం తనూజ, ఎస్‌టీఎస్ హెల్త్ సూపర్ వైజర్ ఇమాం, హెచ్‌వీ పద్మ, ఏఎన్ఎంలు పుల్లమ్మ, సిస్టర్ రాధ, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, రుక్మిణి, ఆశాలు పాల్గొన్నారు. ప్రధానమంత్రి ముక్తి భారత అభియాన్‌లో భాగంగా డాక్టర్ పార్ధసారధిరెడ్డి పాల్గొని ఎంపీ ఉచితంగా టీబీ పేషెంట్లకు ఇసునతన్న న్యూట్రిషన్ కిట్ కూడా ఎండీఆర్ పేషెంట్లకు అందజేశారు. అనంతరం ఆస్పత్రిని సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు.

## సేఫ్టీ కమిటీ సమావేశానికి తమను కూడా ఆహ్వానించాలి

కొత్తగూడెం, జూలై 20 - ప్రభాతవార్త:

సింగరేణి కొత్తగూడెం ఆర్‌సీహెచ్‌పీలో శుక్రవారం జరగబోయే సేఫ్టీ కమిటీ సమావేశానికి టీబీజీకేఎస్‌తో పాటు నాలుగు జాతీయ సంఘాలను కూడా ఆహ్వానించాలని ఆర్‌సీహెచ్‌పీ డీవైజీఎంను కలిసి వినతి పత్రం అందించారు. తమకు కూడా ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. లేకపోతే ఈ సమావేశాన్ని అడ్డుకుంటామని అన్నారు.



# అంతా అస్తవ్యస్తం

- డంప్ యార్డును తలపిస్తోన్న రోడ్లు
- గాడి తప్పిన డ్రైనేజీలు
- పందుల స్వైర విహారం
- రోడ్లకు ఇరువైపులా ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలు
- కానరాని అధికారుల చర్యలు



**చుంచుపల్లి, జూలై 20 – ప్రభాతవార్త:**

ఎక్కడ వేసిన గొంగళి అక్కడే... డంప్ యార్డులను తలపిస్తున్న రోడ్లు... గాడి తప్పిన డ్రైనేజీలు... పందుల స్వైర విహారం... రోడ్లకు ఇరుపక్కల ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలు... ప్రజల అగచాట్లు... కానరాని అధికారుల చర్యలు... దీనికి నిదర్శనమే అంతా అస్తవ్యస్తం... ఇది చుంచుపల్లి మండలంలోని గ్రామ పంచాయతీల పరిస్థితి. ఒకవైపు 15 రోజుల నుంచి గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెలో ఉండగా... మరో వైపు బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడి మండలంలో నాలుగైదు రోజుల నుంచి వర్షాలు పడుతుండటంతో మండలంలోని గ్రామ పంచాయతీల్లోని వార్డుల్లో పారిశుధ్యం, డ్రైనేజీ వ్యవస్థ అంతా అస్తవ్యస్తంగా మారింది. వీధుల్లో ఎక్కడ చూసినా రోడ్లపై కుప్పలు తిప్పలుగా చెత్తాచెదారం దర్శనమిస్తూ డంప్ యార్డులను తలపిస్తున్నాయి. దానికి తోడు ముసురు పట్టడంతో ఒక వాటిపై పందులు స్వైర విహారం చేస్తూ ఆ చెత్తను చింతర వందర చేస్తున్నాయి. చెత్తలో నుంచి దుర్వాసన ప్రబలుతుండటంతో ఎక్కడ అంటువ్యాధులు ప్రబలుతుందోనని ప్రజలు అటువైపు వెళ్లేందుకు జంకుతున్నారు. అక్కడక్కడ ప్రధాన రహదారులపై సైతం చెత్తా చెదారంతో డంప్ యార్డ్లను తలపిస్తున్నాయి. ఇలా ఏ పంచాయతీలో చూసినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా కనిపిస్తున్నాయి. ఇకపోతే డ్రైనేజీల వ్యవస్థ మరీ దారుణంగా తయారైంది. డ్రైనేజీల్లో చెత్తాచెదారం పేరుకుపోయి తీసేవారు లేక డ్రైనేజీల్లో నుంచి ఆ మురుగునీరు దుర్వాసనతో సీసీ రోడ్లపై ప్రవహిస్తున్న దృశ్యాలు ఎదురవుతున్నాయి. ప్రజలు ఆ మార్గం గుండా నడవాలంటేనే జంకే పరిస్థితి ఏర్పడుతుంది. మరికొన్ని గ్రామ పంచాయతీ వార్డుల్లో డ్రైనేజీల్లో చెత్తాచెదారం పేరుకుపోయి మురుగునీటిపై దోమలకు



ఆవాసంగా మారింది. ఆవాసంగా మారిన ఆ వార్డుల్లోని ప్రజలు దోమ కాటుకు అనారోగ్యం బారిన పడుతామోనని భయాందోళనకు గురవుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో చెతానత చెదారం కుళ్లిపోయి డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. ఎక్కడ డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి వ్యాధులు ప్రబలుతాయని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. గ్రామ పంచాయతీ వార్డుల్లో రోడ్లకు ఇరువైపులా ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు రోడ్లకు ఇరువైపులా వాలిపోయి రోడ్లను కమ్మేస్తున్నాయి. ఆ రోడ్డు మార్గంలో నడవాలంటేనే ప్రజలు భయపడుతున్నారు. ఏపుగా పెరిగిన మొక్కల నుంచి ఏ విషయ సర్పాలు రోడ్డుపైకి వసానతయని ప్రజలు భిక్కుభిక్కుమంటూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఆ మర్గం గుండా వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతంది. ఇకపోతే కొన్ని వార్డుల్లో చీకటి పడితే చాలు వీధి దీపాలు వెలగక చీకటిలో ప్రజలు బయటకు రావడం లేదు. అధికారులు స్పందించి వ్యాధులు ప్రబలక ముందే ప్రత్యామ్నాయంగా చర్యలు తీసుకొని చెత్తాచెదారం తొలగించి డ్రైనేజీలను శుభ్రం చేయించాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

**- ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు : వాసిరెడ్డి మురళి, సీపీఐ మండల కార్యదర్శి**



మండల ప్రజలు అనేక సమస్య లతో ఇబ్బంది పడు తున్నారు. మండ లంలోని గ్రామ పంచాయతీ వార్డు లన్నీ చెత్తాచెదారంతో పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతుంది. ప్రజలు వ్యాధుల బారిన పడకముందే అధికారులు తగు జాగ్ర త్తలు తీసుకోవాలని అలాగే జీపీ కార్మికుల సమ్మెను త్వరగా పరిష్కరించి వారికి తగు న్యాయం చేకూర్చాలని డిమాండ్ చేశారు.

**- కార్మికుల సమస్యలు పరిష్కరించి వారు విధులకు హాజరయ్యేలా చూడాలి: వాడపల్లి జకరయ్య**



పంచాయతీ కార్మి కుల సమస్యలు న్యాయ పరమైనవి. అ లానే మండలంలో గ్రామ పంచాయతీ వార్డుల్లో ప్రజ లు అనేక సమస్యలతో కొట్టు మిట్టాడుతున్నారు. డ్రైనేజీ వ్యవస్థ, పారిశుధ్యం లోపించింది. ప్రజలు ఇబ్బంది పడకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. పంచాయతీ కార్మికుల న్యాయమై న సమస్య లను పరిష్కరించి వెంటనే వారిని విధులకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాం.

## ఓపెన్ పీజీ చేసిన అంతర్గత ఉద్యోగులను ఎక్స్‌టర్నల్ వెల్ఫేర్ ఆఫీసర్ నియామకాల్లో అనుమతించాలి

**- జీఎంను కలిసిన టీబీజీకేఎస్ నాయకులు**



**కొత్తగూడెం, జూలై 20 – ప్రభాతవార్త:**

సింగరేణి సంస్థలో నిర్వహించే సంక్షేమ అధికారి ఎక్స్ టర్నల్ నియామకాల్లో దూర విద్య విధానం ద్వారా చదువుకున్న అంతర్గత అభ్యర్థులను అనుమతించేలా చూడాలని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో జీఎం (పర్స నల్) హనుమంతరావుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సంక్షేమాధికారి ఎక్స్ టర్నల్ నియామకాల్లో విద్యార్హతగా రెగ్యులర్ పోస్టు గ్రాడ్యుయేషన్ డిగ్రీ అడుగుతున్నారని, కానీ సింగరేణిలో పనిచేసే ఉద్యోగులందరూ దూర విద్యా విధానం ద్వారా పోస్టు గ్రాడ్యుయేషన్ చదువుకొని ఉన్నారని, సంక్షేమ అధికారి ఎక్స్ టర్నల్ నియామకాల్లో కూడా దూర విద్యా విధానం ద్వారా పోస్టు గ్రాడ్యుయేషన్ చేసిన అంతర్గత ఉద్యోగులను వయస్సుతో నిమిత్తం లేకుండా మార్కుల పర్సెంటేజ్‌తో నిమిత్తం లేకుండా అనుమతించాలని జీఎంను కోరారు. జీఎం హనుమంతరావు స్పందిస్తూ ఈ విషయాన్ని డైరెక్టర్ల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ సుద్దాల నరసింగం, రాజేశ్వరరావు, రాంసింగ్, రాజ్ తిలక్, సుధాకర్, రాజేష్, నరేష్, ఈశ్వర్, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్‌ను కలిసిన సింగరేణి డైరెక్టర్

**కొత్తగూడెం, జూలై 20 – ప్రభాతవార్త:**

జిల్లా కలెక్టర్‌గా ప్రియాంక ఆలా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సింగరేణి డైరెక్టర్ (ఈఅండ్ఎం) డి.సత్యనారాయణరావు మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లాకు నూతన కలెక్టర్‌గా నియమితులైన బాధనయతలు స్వీకరించిన కలెక్టర్‌కు పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి సంస్థకి సంబంధించిన విషయాలను కలెక్టర్ ప్రియాంక ఆలాకు వివరించారు. అదే విధంగా కలెక్టర్ సంస్థ గత ఏడాది భద్రాచలం వద్ద గోదావరి నదికి వరదలు వచ్చిన సేమయంలో ఏ విధంగా అయితే సహాయ చర్యల్లో పాల్గొని సమన్వయం చేశారో అదే విధంగా జిల్లా యంత్రాంగం చేపట్టే సహాయ చర్యల్లో తమ సేవలను అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీఎం (పర్స నల్) హనుమంతరావు, ఎస్‌వోటు డైరెక్టర్ (ఈఅండ్ఎం) సూర్యకుమార్, అచ్యుతరావు, డీజీఎం పర్స నల్‌లు వరప్రసాదరావు, అజయ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## ఉచిత విద్యుత్‌పై రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

**- వెంటనే రైతులకు క్షమాపణ చెప్పాలి**

**- ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**

**చుంచుపల్లి, జూలై 20 – ప్రభాతవార్త:**



ఉచిత విద్యుత్‌పై రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని, అదే విధంగా రైతులకు క్షమాపణ చెప్పాలని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని ప్రశాంతినగర్‌లో ఉన్న రైతువేదికలో జరిగిన రైతు సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అధికారంలోకి రావాలని ప్రతిపక్షాలు పగటికలలు కంటున్నాయని, అవి ఎప్పటికీ నెరవేరవని అన్నారు. రైతులారా ఐక్యం కావాలని, మీకు ద్రోహం చేయాలని కాంగ్రెస్ పార్టీ కుట్రలు పన్నుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎంపీపీ బదావత్ శాంతి, ఎంపీటీసీ భూక్యా రుక్మిణి, కో ఆప్షన్ మెంబర్ ఆరీఫ్ ఖాన్, సర్పంచ్‌లు మోతి, పొడియం సుజాత, తాటి పద్మ, రతన్ నాయక్, రైతు సమన్వయ కమిటీ సభ్యులు కరుణాకర్, ఉమర్, మల్లేష్, నిమ్మల సాగర్, అనుదీప్, బొమ్మిడి శ్రీకాంత్, కన్ని, అజీజ్‌ఖాన్, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు

**లక్ష్మీదేవిపల్లి, జూలై 20 – ప్రభాతవార్త:**

కళాశాల విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు 2023–24 విద్యా సంవత్సరానికిశ్రీరామచంద్ర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపకుల పోస్టును భర్తీ చేసేందుకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ హవీలా పేర్కొన్నారు. కళాశాలలో రాజనీతి శాస్త్రంలో ఒక పోస్టు, తెలుగులో ఒక పోస్టు ఖాళీగా ఉన్నాయని, సంబంధిత సబ్జెక్టుల్లో పీజీలో 55 శాతం మార్కులతో ఉత్తీర్ణత ఉండాలని, ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులు 50 శాతం మార్కులు కలిసి ఉండాలని సూచించారు. పీహెచ్‌డీ నెట్ సెట్ ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. అర్హులైన, ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ నెల 22వ తేదీ ఉదయం 10 గంటలకు ఒరిజినల్ సర్టిఫికెట్లు రెండు సెట్ల జిరాక్సు ధృవపత్రాలతో హాజరుకవాలని పేర్కొన్నారు.



## ప్రమాదకరంగా ఉన్న భవనాలను డిమోలిష్ చేసేలా చర్యలు తీసుకోవాలి

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: కమీషనర్ గురువారం ఖమ్మంలో శిథిలావస్థకు చేరిన భవనాలు శ్రీనివాస థియేటర్ దగ్గరలో ఉన్నటువంటి పోస్ట్ ఆఫీస్ బిల్డింగ్, పాత బస్టాండ్ పక్కన అనుకున్న ఉన్నటువంటి షాపింగ్ కాంప్లెక్స్ పరిశీలించడం జరిగింది. ఆ బిల్డింగ్‌లకు నోటీస్ ఇచ్చి ప్రమాదకరంగా ఉన్నటువంటి ప్రదేశాన్ని డిమోలిష్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సాయిరాం, ఇటుకల భాస్కర్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈవిఎం, వీవీప్యాట్ అవగాహన కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్



ఖమ్మం, జూలై 20, ప్రభాతవార్త : ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం వివిప్యాట్‌ల విని యోగంపై విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అన్నారు. గురువారం ఐడీవోసీలో ఏర్పాటు చేసిన ఈవీఎం, వివిప్యాట్ అవగాహన కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ఫస్ట్ లెవెల్ చెకింగ్ పూర్తి చేసుకున్న ఈవీఎం యంత్రాల్లో 10శాతం యంత్రాలను వివి ప్యాట్లను సిబ్బంది శిక్షణ ఓటర్లలో అవగాహన కార్యక్రమాల కొరకు వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకోవడం మన జన్మహక్కు అని ఈవీఎం యంత్రాలు వీవీ ప్యాట్‌ల ద్వారా ఓట హక్కు ఎలా వినియోగించుకోవాలని దానిపై ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం కోసం అసెంబ్లీ నియోజకవర్గానికి రెండు చొప్పన వాహనాలను సిద్ధం చేస్తున్నట్లు పోలింగ్ కేంద్రం పరిధిలో ఈ వాహనాలు వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తాయని కలెక్టర్ అన్నారు. ఐడీవోసీ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో రిటర్నింగ్ అధికారుల కార్యాలయం పరిధిలో సైతం అవగాహన కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లాలో ముఖ్యమైన ప్రదేశాలలో విస్తృతంగా అవగాహన కల్పించనున్నట్లు ఈవీఎం వివిప్యాట్ వినియోగించుకొన ఓటు ఎలా వేయాలని దానిపై విస్తృతం ప్రచారం చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎఎస్ మధుసూదన్, జిల్లా ఉపాధికల్పనాధికారి శ్రీరామ్, కలెక్టరేట్ ఏవో అరుణ, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## మున్సిపల్ కార్యాలయంలో ఓటింగ్ ప్రక్రియపై అవగాహన



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: మున్సిపల్ కార్యాలయంలో గురువారం నుంచి ఓటు హక్కు ఎలా ఉపయోగించుకోవాలి, ఈవీఎంలో ఓటర్ వేస్తున్న ఓటు ఓటర్ వేసిన అభ్యర్థికి ఓటు పడుతుందా అనేది అవగాహన కోసం, ఓటింగ్ మిషన్(ఈవీఎం)పై ఓటర్‌కు ఉన్న సందేహాలు నివృద్ధి చేసుకోవడానికి ఓటింగ్ మీషన్‌ను మున్సిపల్ కార్యాలయంలో ఉంచడం జరిగింది. కావున అందరూ వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## తాలిపేరుకు భారీగా వరద నీరు

### -24 గేట్లు ఎత్తివేత

### -లక్ష క్యూసెక్కుల నీటి విడుదల

చర్ల ప్రభాతవార్త



తాలిపేరు మధ్యతరహా ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. ప్రాజెక్ట్ ఎగువనున్న చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని దండకారణ్యంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వరద ఉధృతి అంచలంచెలుగా పెరుగుతుంది. దీంతో ఇరగేషన్ అధికారులు ప్రాజెక్టుకు చెందిన 25 క్రషర్ గేట్లకు గాను 24 గేట్లను పూర్తిగా ఎత్తి లక్ష క్యూసెక్కుల వరదనీటిని దిగువనున్న గోదావరిలోకి విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులో ఇన్ ఫ్లో ఎంత వస్తుందో అంతే మొత్తంలో నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్ట్‌లో ఇన్‌ఫ్లో ఎంత వస్తుందో అంతే మొత్తంలో నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్ట్ నీటిమట్టం 74 మీటర్లు కాగా ప్రస్తుతం 71 మీటర్లుగా నమోదైఉంది. వరద ఉధృతి ఎప్పటికప్పుడు ఇరగేషన్ అధికారులు సిబ్బంది, అంచనా వేస్తూ అందుకు అనుగుణంగా చర్యలు చేపడుతున్నారు. సాయంత్ర సమయానికి కాస్తా వరద తాకిడి తగ్గింది. ప్రస్తుతం 83వేల 933 క్యూసెక్కల నీటిని విడుదల చేస్తున్నారు. ఇన్ ఫ్లో 84 వేల 745 నమోదైంది. మరో క్క రోటెంత వాగు, చింతవాగు, తాలిపేరు ఉధృతంగా ప్రవసిస్తున్నాయి. ఇన్ ఫ్లో పెరిగితే మరింత వరద నీటిని గోదావరిలోకి విడుదల చేస్తామని డిఈ తిరుపతి తెలిపారు.

## ఆర్థిక సహాయం అందించిన నగర మేయర్



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: ఖమ్మం కార్పొరేషన్ మేయర్ ఛాంబర్ నందు గురువారం ఉన్నత చదువుల విద్యార్థినికి హెల్పింగ్ హాండ్స్ ఆర్థిక సహకారం. నిరుపేద కుటుంబంలో పుట్టిన నల్లమోతు శివపార్వతి ఉన్నత చదువులకు అమెరికా వెళ్లడానికి ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది పడుతున్న వేళ ఆ విద్యార్థిని దత్తత తీసుకొని అమెరికా వెళ్లుటకు కావాల్సిన ఆర్థిక సహకారాన్ని అందించటానికి ఖమ్మం హెల్పింగ్ హాండ్ సభ్యులు ముందుకు వచ్చారు. గురువారం ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ చేతులమీదుగా రూ.లక్ష చెక్కును, మేయర్ వ్యక్తిగతంలో రూ.15వేల నగదును, మొత్తం రూ.1,15,000 సభ్యులందరూ సమిష్టిగా అందించడం జరిగింది. ఈ సహకారాన్ని అందుకున్న శివపార్వతి తను వృత్తిలో స్థిరపడ్డ తర్వాత తన వంతుగా సమాజానికి ఆర్థిక సహకారాన్ని అందిస్తానని, మీ సహకారంతో మంచిగా చదువుకొని మీ పేరు నిలబెడతానని తెలియజేసింది. ఎందో విద్యార్థులకు ఆర్థిక సహకారం అందించి ఈ సమాజానికి ఉత్తమ పౌరులను అందిస్తున్న హెల్పింగ్ హాండ్ సభ్యులకు, ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన యలమద్ది వెంకటేశ్వర్లుకి, వారి మిత్రబృందానికి పునుకొల్లు నీరజ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాదు లక్ష్మణరావు, మద్దినేని ప్రసాదరావు, శ్రీరామినేని చంద్రశేఖరరావు, రమణారావు, ఆళ్ల వెంకటరావు, వినోద్, కొంగర పురుషోత్తమ రావు, కొండబోలు రవికుమార్, కేవీ నాయుడు, చలపతిరావు, కొనకంచి సురేష్, పునాటి వెంకటేశ్వర్లు, చావా రమేష్‌బాబు, సయ్యద్ షఫీ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గుడిసెలు తొలగింపు అమానుషం

### నిరుపేద మహిళ మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి




ఖమ్మం, జూలై 20, ప్రభాతవార్త : ఖమ్మం పట్టణ శివారులోని వెలుగుమట్ల గ్రామం వినోభా నవోదయ కాలనీ పేద ప్రజలపై పోలీసులు ప్రభుత్వ అధికారులు శనివారం పాశవిక దౌర్జన్యంతో, బలవంతంగా ఇండ్లను కూల్చివేతలకు పాల్పడ్డారని, పోలీసులు జరిపిన ఈ పాశవిక దమనకాండలో ఒక పేదమహిళ మృతి చెందిందని ఇది ముమ్మాటికి పోలీసు, ప్రభుత్వ హత్యేనని గ్రామీణ పేదల సంఘం ఖమ్మం జిల్లా శాఖ తీవ్రంగా ఆరోపించింది. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పడిగ యర్రయ్య, జిల్లా కమిటీ సభ్యురాలు షేక్ అక్తర్ ఉన్నీసా బేగం బల్లి శ్రీనివాసరావు, గడ్డి వెంకటనర్సమ్మలు మాట్లాడుతూ.... ఖమ్మం జిల్లా అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామంవినోభా నవోదయ కాలనీ ప్రజలు సుమారు 62 ఎకరాల 7గుంటల భూదాన భూములపై గత 8సంవత్సరాలుగా పేదలు హక్కులు సాధించుకొని ఇండ్లు నిర్మించుకొని వాటికి ఇంటి నెంబర్లు, ఇతర సదుపాయాలు కొరకు పోరాటం చేస్తున్నామని, ఈ క్రమంలో ప్రభుత్వ అధికారులకు ఎన్నిసార్లు వినతిపత్రాలు అందజేసిన చివరకు హైకోర్టు సైతం జోక్యం చేసుకున్నా అధికారులు పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. శాంతి భద్రతలకు విఘ్నాతం కలిగించేలా కుట్రపూరిత చర్యలకు పాల్పడేలా పోలీసులే, అలాగే స్టేషన్‌లో కంప్లైట్ ఇచ్చిన వ్యక్తి మా రిజిస్ట్రేషన్ భూమి అని గతంలో రూ. అక్ష ఇచ్చానని మరల రూ. లక్ష అడిగారని పిటిషన్ లో పేర్కొన్న వ్యక్తి అసలు ముందుగా ఇచ్చిన రూ. లక్ష తీసకున్నప్పుడు ఎందుకు ఫిర్యాదు చేయలేదని ప్రశ్నించారు. తక్షణమే ప్రభుత్వం హద్దులు తేల్చి కోర్టు ఉత్తర్వులను అమలు పరచి వినోబా నవోదయ కాలనీ ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు షేక్ అక్తర్ ఉన్నిసా భేగం, బల్లి శ్రీనివాసరావు, గడ్డి వెంకటనర్సయ్య, పరిసినేని ఉమ తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక వాడలో తీరనున్న తాగునీటి కష్టాలు

### -సీపీడబ్ల్యూఎస్ స్కీం పునరుద్ధించి గ్రామాలకు తాగునీరు అందిస్తాం

### -ప్రభుత్వ విఫ్ రేగా, మిషన్ భగీరథ, ఐటీసీ అధికారులతో సమీక్ష

బూర్గంపహాడ్ ప్రభాతవార్త: మండలంలోని సారపాక ఐటిసి గెస్ట్ హౌస్ నందు గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మిషన్ భగీరథ, ఐటిసి అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. మిషన్ భగీరథ ఐటీసీ అధికారులతో సీపీడబ్ల్యూఎస్ స్కీం(కమ్యూనిటీ ప్రొటెక్టెడ్ వాటర్ స్కీమ్) గురించి అడిగి తెలుసుకున్నారు. తాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడవద్దని, ఈ స్కీమ్‌ను తిరిగి పునర్ధించి సారపాకలోని అన్ని కాలనీలకు మంచినీటి సరఫరా జరిగేలా చూస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మిషన్ భగీరథ పథకాన్ని ప్రారంభించిందని ఆయన అన్నారు. ఈ పథకం ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీరు అందా లన్నారు. అధికారులకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో ఐటీసీ హెచ్ఆర్ హెడ్ శ్యామ్‌కిరణ్, అడ్మిన్ మేనేజర్ చెంగల్‌రావు, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, మిషన్ భగీరథ గ్రిడ్ డిఈ మహేందర్‌రెడ్డి, ఇంట్రా డిఈ బ్రహ్మదేవ్, మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈ గోపి ప్రశాంత్, ఇంట్రా ఏఈ రవితేజ, సారపాక ఈఓ మహేష్ పాల్గొన్నారు.




## పొంగులేటికి ఘన స్వాగతం పలికిన పాయం

మణుగూరు రూరల్,జూలై 20 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమక్షంలో హైద్రాబాద్ గాంధీ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో-చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించి తొలిసారి ఖమ్మం గడ్డపై కాలు పెడుతున్న సందర్భంగా భారీ కాన్వాయ్‌తో పొంగులేటి శ్రీనివాసరెడ్డికి పినపాక మాజీ శాసన సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు ఘన స్వాగతం పలికారు. గురువారం పాయంతో పాటు పొంగులేటి అభిమానులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు కూనుమంచికి చేరుకొని సాదరంగా స్వాగతం పలుకుతూ..సంబరాలు చేసుకున్నారు.

## మండలప్రజలు అప్రమత్తంగా వుండాలి

### -మణుగూరు సబ్‌డివిజనల్ పోలీస్ ఆఫీసర్ సూచన

అశ్వాపురం,జూలై20,ప్రభాతవార్త.

గత నాలుగు రోజులుగా ఎడతెరిపిలేకుండా కురుస్తున్న భారీవర్షాలకు భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం ప్రమాదస్థాయికి చేరినందున మండలంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా వుండాలని మణుగూరు సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ రాఘవేంద్రరావు సూచించారు. వాగులు,వంకలు పొంగి ప్రవహిస్తున్నందున వాటిని దాటేందుకు ప్రయత్నించవద్దని,చేపల వేటకు వెళ్ళవద్దని, అమ్మగారిపల్లి-అమెర్దా రహదారిపై గోదావరి వరదనీరు చేరినందున ప్రజలు అటువైపు వెళ్ళవద్దని,ప్రజలు అధైర్యపడొద్దని,ఆపదలో వున్నవారు వెంటనే 100కాల్ చేసి పోలీస్ సహాయం పొందాలని తెలిపారు.

## అమెర్దా-అమ్మగారిపల్లి మధ్య నిలిచిన రాకపోకలు

అశ్వాపురం,జూలై20,ప్రభాతవార్త.



గత నాలుగురోజులుగా కురుస్తున్న వర్షాలకుతోడు గోదావరి నీటిమట్టం పెరగడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు. మండలంలో అమ్మగారిపల్లి, అమెర్దా, చింతిర్యాల, ఆనందాపురం, నెల్లిపాక బంజర గ్రామాలు గోదావరికి అత్యంత సమీపంలో వున్నాయి. గురువారం భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 42అడుగులకు చేరడంతో అమ్మగారిపల్లి-అమెర్దా రహదారిపై గోదావరి వరద నీరుచేరి రాకపోకలు నిలిచిపోయాయి.మండల ప్రత్యేక అధికారి మణుగూరు ఎడిఎ తాతారావు,తహశీల్దార్ ఎం.ఎ రాజు,ఎంపీఓ శ్రీనివాస్ ఎప్పటికప్పుడు లోతట్టు ప్రాంతాలను సందర్శిస్తూ,ప్రజలకు గోదావరి వరదల సమాచారం తెలియజేస్తున్నారు.వరదలు పెరిగితే ఏ క్షణాన్నైనా పునరావాస కేంద్రాలకు వెళ్ళేందుకు సిద్దంగా వుండాలని ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.లోతట్టు ప్రాంతాలలోని పత్తిచేలు నీట మునిగాయి.

# ముంపు గ్రామాలలో పర్యటించిన అధికారులు

### -ముంపుప్రాంతాల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ ఏర్పాటు

పినపాక,జూలై20,ప్రభాతవార్త.



గత నాలుగు రోజులుగా ఎడతెరిపిలేకుండా కురుస్తున్న భారీవర్షాలకు గురువారం భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 43అడుగులకు చేరడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసిన నేపథ్యంలో మండలంలోని ముంపు ప్రభావిత ప్రాంతాలలో గురువారం మణుగూరు సబ్‌డివిజనల్ పోలీస్ ఆఫీసర్ రాఘవేంద్రరావు, తహశీల్దార్ ప్రసాద్,ఎంపీడీఓ చంద్రశేఖర్ పర్యటించారు. గత యేడాది గోదావరి వరదలకు చింతలబయ్యారం, టి కొత్తగూడెం, సింగిరెడ్డిపల్లె, చిన్నరాయిగూడెం, భూపతి రావుపేట, ఏడూళ్ళబయ్యారం ముంపుకు గురికాగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ప్రస్తుతం గోదావరి ఉధృతంగా ప్రవహిస్తున్నందున ముంపుప్రభావిత ప్రాంతాల ప్రజలకు మనోధైర్యం కల్పించేందుకు ఎంపీపీ గుమ్మడి గాంధీ అధ్యక్షతన మండల అధికారులతో సమావేశం నిర్వహించి వరద పరిస్థితిపై సమీక్షించారు.ముంపుగ్రామాలలో అధికారులు పర్యటిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.వరదప్రభావిత గ్రామాలలో ఎలాంటి నష్టం జరుగకుండా ఉండేందుకు టోల్‌ఫ్రీ నెంబర్ 6301557027 అందుబాటులో వుండేలా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.గోదావరిలో చేపలవేటకు వెళ్ళొద్దని జాలర్లను ఏడూళ్ళబయ్యారం సీఐ రాజగోపాల్ హెచ్చరించారు. ఎస్సై నాగుల్ మీరాఖాన్, రెవెన్యూ సిబ్బంది,పంచాయతీ సిబ్బంది,పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

## లయన్స్ జూట్‌బ్యాగ్స్ పంపిణీ

మణుగూరు,జూలై 20 ప్రభాతవార్త:




లయన్స్‌క్లబ్‌ఆఫ్ మణుగూరు ఆధ్వర్యంలో గురువారం నోప్లాస్టిక్ డే సందర్భంగా జూట్‌బ్యాగ్స్ పంపిణీ చేశారు. మణుగూరు పట్టణంలోని కూరగాయలమార్కెట్ సెంటర్‌లో ప్రజలకు జూట్‌బ్యాగ్స్ అందజేసి ప్లాస్టిక్ వాడకంవలన కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావు, మీరాహుస్సేన్, అడబాల నాగేశ్వరరావు, ముత్తంశెట్టి నాగేశ్వరరావు, గాజుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేట కృష్ణకు ఆత్మీయ పురస్కారం

మణుగూరు,జూలై 20 ప్రభాతవార్త:



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాకు చెందిన కళాకారుడు, హాస్యనటుడు, ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ సెంట్రల్ కమిటీ నాయకులు కాజీపేట కృష్ణకు రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో గురువారం ఆత్మీయపు రస్కార సన్మానాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళోత్సవం నిర్వాహకులు పులియాల సతీష్‌కుమార్, ఎంసీహెచ్ పవన్‌కుమార్, ఎ.సురేందర్, నర్సయ్య, డోలక్ శ్రీను, మదన్‌మోహన్, జీడీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మంత్రి

కొడకండ్ల, జూలై 20 ప్రభాతవార్త :

మండలంలోని రామవరం గ్రామానికిచెందిన చెరుకు సైదులు ఇటీవల తాటిచెట్టు మీదినుంచి పడి మృతి చెందగా వంగాల లచ్చయ్య అనారోగ్యంతో మృతిచెందగా గురువారం పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ, సర్పంచ్ మందుల శిరీష మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### -గోదావరి ముంపు గ్రామాలను పరిశీలించిన అధికారులు

మణుగూరు రూరల్,జూలై 20 ప్రభాతవార్త:



గత వారం రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మణుగూరు మండల పరిధిలోని గోదావరి ముంపు ప్రాంతాలను అధికారులు డీఎస్పి రాఘవేంద్రరావు, సిఐ.ముత్యం రమేష్,తహశీల్దార్ నాగరాజు, ఎంపిడిఓ చంద్రమౌళి,మున్సిపల్ కమీషనర్ ఉమామహేశ్వరరావు,ఎంపిఓ వెంకటేశ్వర్లు, రెవిన్యూ,హెల్త్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది పర్యటించారు. గురువారం చిన్నరాయిగూడెం ,కమలాపురం గోదావరి వరద ఉధృతిని అధికారులు పరిశీలించారు. గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతున్న క్రమం లోతట్టు గ్రామల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మత్స్యకారులు ఎవరూ మోటారు బోట్లతో నదిలో ప్రయాణించవద్దని..గోదావరి వరద నీటిలో ఈతకు వెళ్ళడం,చేపలు పట్టడం చేయరాదన్నారు. ముంపు గ్రామాల్లో ప్రజలను తరలించేందుకు 24గంటలు అధికారులు అందుబాటులో ఉంటారని, నాలుగు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని,ముంపు ప్రభావిత గ్రామాల పరిస్థితులను ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు మణుగూరు తహశీల్దార్ నాగరాజు తెలిపారు. ముంపు గ్రామల ప్రజలు సహాయం కోసం రెవిన్యూ సిబ్బందికి లేదా కంట్రోల్ రూమ్ నంబర్‌కు( 8978199510)గాని పోలీస్‌శాఖకు సమాచారం ఇవ్వాలన్నారు.

# గత డెబ్బై ఏళ్లలో చేయని అభివృద్ధి రాష్ట్రంలో జరిగింది

## - విలేకరుల సమావేశంలో ఏఎంసీ ఛైర్మన్ హరిసింగ్‌నాయక్

ఇల్లెందు, ప్రభాతవార్త : గత డబ్బై ఏళ్లలో చేయని అభివృద్ధి రాష్ట్రంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేశారని ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్ తెలిపారు. ఇల్లెందులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పాలన కొనసాగిస్తూ ముఖ్యమంత్రి ముందుగా చెరువుల అభివృద్ధిపై దృష్టి సారించారని తెలిపారు. అందులో భాగంగా గొలుకట్టు చెరువుల అభివృద్ధితో పాటు మిషన్ కాకతీయ ద్వారా పూడికతో కూరుకు పోయిన చెరువులన్నీ మరమ్మతులు చేయించడంతో ఈరోజు చేపలతో వ్యాపారం కూడా ఘననీయంగా కొనసాగుతుందని తెలిపారు. ఈ ఏడాది సకాలంలో వర్షం రాకపోయినా, రైతులు అధైర్య పడకంగా ఉంటూ, వేసిన పంటలను రక్షించుకుంటున్నారని తెలిపారు. అందుకోసం ముఖ్యమంత్రి ఏటా ఖరీఫ్, రబీ సీజన్లలో పెట్టుబడి కోసం రైతులు వ్యాపారులను ఆశ్రయించకుండా స్వశక్తితో ఎదగాలనే రైతుబంధును పెట్టుబడి సహాయంగా అందిస్తున్నారని హరిసింగ్ తెలిపారు. రైతులకు కావాల్సి న ఎరువులను, పత్తి, మిరప పంటలకు కావాల్సి నవి కూడా అందించారు. కల్తీ విత్తనాలతో నష్టపోతున్న రైతులను దృష్టిలో



పెట్టుకొని కల్తీ విత్తనాలు తయారీదారులపై పీడీ యాక్టుతో కట్టడి చేశారని వివరించారు. ధరణి పోర్టల్‌తో డిజిటలైజేషన్‌తో పాస్ పుస్తకాన్ని రైతుకు అందించారని తెలిపారు. గతంలో రాత్రి వేళ వచ్చే కరెంట్ కోసం వెళ్లి పాము కాటుకు గురై రైతులు మృతి చెందిన సంఘటనలు కూడా ఉన్నాయిని, దానిని దృష్టిలో పెట్టుకొని 24 గంటల విద్యుత్తు అందిస్తున్నారని తెలిపారు. ఉచితంగా విద్యుత్తును అందిస్తున్న దేశంలోనే ఏకైన ప్రభుత్వమని కొనియాడారు. రైతులను కించ పరిచే విధంగా మూడు గంటల కరెంట్ చాలని అంటున్నారని, మీ ఉద్దేశ్యం ఏంటో మీ పార్టీ వారే అసహించుకునే పరిస్థితి వచ్చిందని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే, జెడ్పీ ఛైర్మన్ మాత్రం ఓటమి భయంతో ఎమ్మెల్యే దంపతులని అంటున్నారని అన్నారు. టీడీపీ ఆంధ్రా పార్టీ అని ఓడించారు. ఎలాంటి రాజ్యాంగ బద్ధంగా పార్టీ మారి నియోజకవర్గానికి ఏమి చేశావని ప్రజలు గుర్తిస్తున్నారని అన్నారు. హరిప్రియ ఎమ్మెల్యే అయ్యాక ఎంత అభివృద్ధి చేశారో అందరికీ తెలుసని అన్నారు. హరిప్రియ దంపతుల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. నియోజకవర్గం మూడు ముక్కలౌతుంటే సోయిలేదు, కొమరారం, బోడు మండలాలు ఏర్పాటు, ఇల్లెందును రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేసే అవకాశం ఉన్నా చేయలేని అసమర్థుడవని అన్నారు. 2018లో ఓడించింది నిన్నే కదా దానిని మర్చిపోయావా అన్నారు. ఆనాడు టీఆర్ఎస్ ప్రభంజనం నడుస్తుంటే ఎందుకు ఓడి పోయావో జవాబు చెప్పాలన్నారు. ఏమి చేయాలో నీకే తెలియని పరిస్థితి నీది అని అన్నారు. కాళ్లకు బలపం కట్టుకొని జెడ్పీటీసీగా గెలిపిస్తే జెడ్పీ ఛైర్మన్ అయ్యావు, ఏమి చేశావో నీకు తెలుసా అన్నారు. నీ సొంత ఊరు వంతెన కోసం కూడా నీవు చేయలేక పోతే ఎమ్మెల్యే హరిప్రియ మంజూరీ చేయించారని గుర్తు చేశారని అన్నారు. వ్యాపారి అయిన పొంగులేటి వద్ద నీవు తాకట్టు పెట్టి పని చేస్తున్నావని అన్నారు. జెడ్పీఛైర్మన్ అయ్యావన్నది గుర్తు లేకుండా ఇల్లెందును ఎక్కడ తాకట్టు పెడుతున్నావని అన్నారు. మండలానికో ఓ శక్తి ఉంటుంది వారి చెప్పు చేతుల్లో పనిచేస్తున్నావని విమర్శించారు. ఐస్ గడ్డలా నీపని తయారైందని అన్నారు. ఎమ్మెల్యే హరిప్రియ పార్టీ మారీ ఏం చేశారో గుర్తించు, పార్టీ మారితే అభివృద్ధి చేస్తామని చెప్పి ఆ పని చేశారని, నియోజకవర్గ ప్రజలు గుర్తిస్తున్నారని ఆయన అన్నారు. నీవు పార్టీ మారినప్పుడు ఏమి చేశావో నియోజకవర్గ ప్రజలకు చెప్పగలవా అని ప్రశ్నించారు. విలేకరుల సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, నాయకులు పులిగండ్ల మాధవరావు, పరుచూరి వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి రేణుక, ఘాజి, మనోహర్‌తివారి, కేవీ కృష్ణారావు, దాస్యం ప్రమోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కాంగ్రెస్‌ను విమర్శించడం సరికాదు

ఇల్లెందు, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ గుర్తు హస్తం గుర్తుపై గెలిచి, ప్రస్తుత టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని విమర్శించడం ఎమ్మెల్యే బానోత్ హరిప్రియకు సరికాదని జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్య అన్నారు. గురువారం కాంగ్రెస్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గార్ల మండలంలోని రైతు వేదిక వద్ద 3 గంటలు కావాలా, 24 గంటల కరెంట్ కావాలని అని రేవంత్‌రెడ్డి మాటలను వక్రీకరిస్తూ మాట్లాడటం ఏంటని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డికి క్షమాపణలు చెప్పాలని కనకయ్య డిమాండ్ చేశారు. ఉచిత కరెంట్ మొదట ఇచ్చింది కాంగ్రెస్ అని, వైఎస్ ముఖ్యమంత్రి అయ్యాక ఉచిత విద్యుత్తుపై మొదటి సంతకం చేసిన విషయం రైతులందరికీ తెలుసన్నారు. హరిప్రియకు టిక్కెట్ ఇచ్చి గెలిపించడం వల్లనే ఎమ్మెల్యే అయిన విష యం మరిచిపోవద్దని హితవుపలికారు. కాంగ్రెస్



పార్టీ గుర్తు హస్తం గుర్తుపై గెలిచి ఎమ్మెల్యే అయ్యాక కాంగ్రెస్ పార్టీని వీడి కాంగ్రెస్‌ను విమర్శించే అర్హత లేదన్నారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని కోరం కనకయ్య డిమాండ్ చేశారు. రైతు వేదికల్లో పార్టీ సమావేశాలు పెట్టి కాంగ్రెస్ పార్టీని, రేవంత్‌రెడ్డిని విమర్శిస్తే స హించేది లేదన్నారు. ప్రభుత్వ కార్యాలయం ఎలానో రైతు వేదిక కూడా అలానేనని, రైతు వేదికలలోపార్టీ సమావేశాలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని, రైతులకు మెరుగైన సేవలు అందిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్‌ను గుర్తుంచుకొని ప్రతి ఒక్కరూ ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో పట్టణ, మండల అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, ఎంపీటీసీలు మండల రాము, పూనెం సురేందర్, పాయం కృష్ణప్రసాద్, నాయకులు భూక్య దళ్‌సింగ్ నాయక్, ఎండీ ఇబ్రహీమ్, సుదర్శన్‌కోరి, ఎట్టి హరికృష్ణ, ఎండి జాఫర్, వాసుదేవ్, మహబూబ్, వెంకటనా రాయణ, లక్ష్మణ్‌రావు, పుల్లారావు, జీవీ భద్రం, ఆర్.జగన్నాథం, ఈశ్వర్‌గౌడ్, నందకిశోర్, సైదులు, బోళ్ల సూర్యం, మడుగు సాంబమూర్తి, చిల్లా శ్రీనివాస్, కంచర్ల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఉన్న నాయకత్వం మొత్తం టీడీపీ నాయకులే: వంశీ

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త : గత నాలుగు రోజులుగా టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుపై అధికార పార్టీ నాయకు లు చేస్తున్న ఆరోపణలను ఖండిస్తు న్నట్లు తెలుగుదేశం పార్టీ ఇల్లెందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ అధికారంలో లేకుండా 20 సంవత్సరాలు అవుతుందని, ఐనా నేడు పార్టీని, చంద్రబాబు నాయుడుని నిందిస్తున్నారని రేవంత్‌రెడ్డి బాబు శిష్యుడని మాట్లాడుతున్నారని తెలిపారు. అసలు తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీలో ఎదిగి నాడు, ఎన్టీఆర్, చంద్రబాబు ప్రోత్సాహంతో నాయకులుగా ఎదిగిన వారే వీరని అన్నారు. ముఖ్యమంత్రి నుంచి మంత్రి వర్గంలో ఉన్న 80 శాతం మంది టీడీపీ వారు, ఎన్టీఆర్, చంద్ర బాబు శిష్యులు కాదా అని ప్రశ్నించారు. స్పీకర్, మండలి ఛైర్మన్ఎవరని అన్నారు. ఒక్క బీఆర్ఎస్ లోనే కాదని కాంగ్రెస్, బీజేపీలో ఉన్న చాలా మంది టీడీపీ వారు ఉన్నారని, ఇది మర్చి పోయి చంద్రబాబును విమర్శలు చేయడం వారే ఆత్మ పరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. 2018లో కూడా ఇద్దరు ఎమ్మెల్యే గెలిస్తే వారిని కూడా తన పార్టీలో చేసుకున్న ఘనత కేసీఆర్‌దేనని గుర్తు చేశారు. ఎమ్మెల్యేలుగా పోటీ చేసి ఓడిన వారిని, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ



ఎంపీలు, మాజీ ఎమ్మెల్సీ లను కూడా లాక్కొని ప్రభుత్వాన్ని నడుతు న్నారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు వల్ల ఎంత మంది పార్టీలో పదవులు పొంది, మరి కొంత మంది ప్రజాప్రతినిధులు అయ్యారో, పార్టీ మారారో గుర్తుంచుకోవాలన్నారు. చంద్రబాబు చరిష్మా రాష్ట్రంలోనే కాదని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆయన శిష్యులు కాని వారు ఎవరో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ గుర్తు పెట్టుకోవాలని అన్నారు.




## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జీఎం



ఇల్లెందు, ప్రభాతవార్త : జిల్లా కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రియాంక అలాను సింగరేణి ఇల్లెందు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి, సింగరేణి సంస్థ ఇల్లెందు ఏరియాలోని గనుల వివరాలు, బొగ్గు ఉత్పత్తి, నూతన జేకే విస్తరణ పనుల గురించి జిల్లా కలెక్టర్‌కు వివరించారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో ఎస్‌వోటూజీఎం మల్లారపు మల్లయ్య, ఏరియా ఎస్టేట్ అధికారులు మహేష్, శివకుమార్‌లు పాల్గొన్నారు.

## డీఎఫ్‌వోను మర్యాదపూర్వకంగా కలిసిన జీఎం



ఇల్లెందు, ప్రభాతవార్త : జిల్లా నూతన డీఎఫ్‌వోగా బాధ్యతలు స్వీకరించిన కిస్టగౌడ్‌ను ఇల్లెందు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థ ఇల్లెందు ఏరియాలోని గనుల వివరాలు, బొగ్గు ఉత్పత్తి, నూతన జేకే విస్తరణ పనుల గురించి ఆయనకు వివరించారు. దానికి ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌వోటూజీఎం మల్లారపు మల్లయ్య, ఏరియా ఎస్టేట్ అధికారులు మహేష్, శివకుమార్‌లు పాల్గొన్నారు.

## ఓటమీ భయంతో బిఆర్‌ఎస్‌పార్టి విమర్శలు

గార్ల, జులై20 ప్రభాతవార్త:



రానున్న ఎన్నికల్లో ప్రజలు బిఆర్‌ఎస్‌పార్టికి తగిన గుణపాఠం చెప్తారని ఓటమి భయం పట్టుకొని కాంగ్రేస్‌పార్టిపై స్థాయిని మరిచి విమర్శలు చేయడం సరికాదని ఇల్లందు నియోజకవర్గ కాంగ్రేస్‌పార్టి నాయకురాలు గుండెబోయిన నాగమణి, నాయకులు తాళ్ళపల్లి కృష్ణగౌడ్, మాళోత్ వెంకట్‌లాల్, శంషాద్‌బేగం, కొనకంచి రామకృష్ణ,లు అన్నారు. గురువారం మండల పార్టి కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కాంగ్రేస్‌పార్టి బీఫాంతో నిలబడి కార్యకర్తల, నాయకుల సమిష్టికృషితో పాటు కాంగ్రేస్‌పార్టిమీద ఉన్న అభిమానం, గౌరవంతో ఉన్న ప్రజల ఓట్లతో గెలిచి పార్టిమారి నేడు కాంగ్రేస్‌పార్టిని, రేవంత్‌రెడ్డిని విమర్శించడం తల్లిపాలుతాగి తల్లిరొమ్మును గుద్దడమేనని ఇది గుర్తుఎరగాలని వారు అన్నారు. రైతులకు ఉచితకరెంట్ ఇచ్చినది కాంగ్రేస్‌పార్టియేనని, ఏకకాలంలో రైతులకు 2లక్షల రుణమాఫి చేసిన ఘనత కాంగ్రేస్‌పార్టిదేనన్నారు. ప్రజలు, రైతులు ఆలకిస్తున్నారని రానున్న ఎన్నికల్లో బిఆర్‌ఎస్ ప్రభుత్వానికి పతనం తప్పదని, భవిష్యత్‌లో కాంగ్రేస్‌పార్టిని, రేవంత్‌రెడ్డి విమర్శించితే ఉపేక్షించేది లేదన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి పసుపులేటి సుజాత రామారావు, నాయకులు బాపనపల్లి సుందర్, పోలంపల్లి భిక్షపతి, పల్లా నర్సయ్యా, పిల్లలమర్రి వీరస్వామి, సత్యనారాయణరెడ్డి, దేవ్‌సింగ్, రాఖి, గుగులోత్ వీర్యా, మోహన్‌రెడ్డి, లచ్చునాయక్, యాకూబ్‌బాష, మెరుగువినోద, తాళ్ళూరి శ్రీనివాస్, అస్మత్, వెంకన్న, తదితరులున్నారు.

## మణిపూర్ ఘటనకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జూలై20, ప్రభాతవార్త*

మణిపూర్ రాష్ట్రంలో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి వారిపై సామూహిక అత్యాచారం చేసిన దుర్మార్గమైన పైశాచిక చర్యకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, మణిపూర్ రాష్ట్రప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని తెలంగాణ గిరిజన సామాజిక చైతన్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. మణిపూర్‌లో గత రెండు మాసాలుగా రెండు వర్గాల మధ్య జరుగుతున్న హింసాత్మక ఘటనలతో వందలాదిమంది చనిపోతున్నా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. ఆ దారుణ ఘటనకు పాల్పడిన వారికి కఠినంగా శిక్షించి ఉరిశిక్ష ఖరారు చేయాలని అన్నారు.

## జిల్లాలో కమాండ్ కంట్రోల్‌రూం ఏర్పాటు

*మహబూబాబాద్, జూలై20, ప్రభాతవార్త*



జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు ఆదేశాల మేరకు కమాండ్ కంట్రోల్ రూంను ఏర్పాటు చేసినట్లు జిల్లావైద్యఆరోగ్యశాఖ అధికారి హరీష్‌రాజ్ తెలిపారు. గురువారం రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ.. వర్షాల కారణంగా నష్టనివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ఈ సీజన్‌లో ఎవరికికూడా సెలువులు ఇవ్వకుండా రద్దు చేయడం జరిగిందన్నారు. ఆసుపత్రి స్టాఫ్ అంతా హెడ్‌క్వార్టర్స్‌లో ఉండాలని సూచించారు. వారం పదిరోజుల్లో ఎఎన్‌సిఎస్ కేసులు డేలివరి అయిన గర్భిణీ స్త్రీలను అందర్ని కూడా ఏరియా ఆసుపత్రికి తరలించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అత్యవసర మందులైన పాముకాటు, తేలుకాటు సంబందిత మందులను నిల్వ ఉంచుకోవాలని సూచించారు. ఎమైనా అవసరాలు ఉంటే డిఎంహెచ్‌వో కాంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్:9676621992, ప్రభుత్వ ఆసుపత్రి ఫోన్‌నెంబర్: 8977391991 నెంబర్లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటిడియంహెచ్‌వో ఉమాగౌరీ, డాక్టర్ అంబరీష, డిఐఓ డాక్టర్ రాజ్‌కుమార్, ప్రోగ్రాం ఆఫిసర్ డాక్టర్ సుధీర్‌రెడ్డి, జిజిహెచ్ సూపరింటెండెంట్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## లింగయ్య ఆశయాలను కొనసాగిద్దాం..



*చిన్నగూడూరు, జూలై20, ప్రభాతవార్త*

సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు మర్రి లింగయ్య ఆశయాలను కొనసాగించాలని పార్టీ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి, సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డిలు పిలుపునిచ్చారు. గురువారం గుండంరాజుపల్లిలో లింగయ్య అనారోగ్యంతో మరణించగా ఆయన భౌతికకానికి శ్రద్ధాంజలిఘటించి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. చిన్నతనం నుండి పార్టీలో చురుగ్గా పనిచేస్తూ తుదిశ్వాస వరకు పార్టీలో కొనసాగిన మహనీయుడు లింగయ్య అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. వారి వెంట నాయకులు గంజి శేషాద్రిరెడ్డి, పొగుల శ్రీనివాస్‌గౌడ్, స్టాలిన్, గునిగంటి మోహన్, మల్లయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మి మృతికి పలువురి సంతాపం

*కురవి, జూలై20, ప్రభాతవార్త*



స్వాతంత్ర్య సమర యోధుడు చిలుకపల్లి వీరయ్య సతీమణి చిలుకపల్లి లక్ష్మి మృతి చెందగా ఆమె మృతికి పలువురు సంతాపం తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నూకల లింగారెడ్డి ఆమె భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె మృతి తీరని లోటని వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్వాతంత్ర్య సమరయోధుల సంఘం లీగల్ అడ్వైజర్ రవీంద్రగుప్తా, సింగు రమేష్, చిదురాల శరత్, నాగేందర్, ముత్తిలింగంలు పాల్గొనగా రాంపిల్ల జయప్రకాష్, ఉన్నం వెంకటయ్యలు చరవాని ద్వారా సంతాపాన్ని తెలిపారు.

## మండల ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

*అశ్వారావుపేట రూరల్, జూలై 20 ప్రభాతవార్త:*



అల్పపీడన ప్రభావంతో మండల వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు పాటించాలని ఎస్ఐ రాజేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయని ఈక్రమంలో ప్రజలు జాగూరూపులై ఉండలన్నారు. మరో రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలపడంతో ప్రజలు అవసరమైతేనే బయటకు రావాలని అన్నారు. లోతట్టు ప్రాంతాల వారు అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ స్తంభాలకు, తడి మట్టి గోడలకు దూరంగా ఉండాలని, వాగులు, కాలువలు వద్దకు కాలువలు, ఈతలకు వెళ్ళవద్దని సూచించారు. వాగులన్నీ ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో రైతులు జాగ్రత్త పాటించాలన్నారు. మోటర్ స్టార్టర్‌లను తడిచేతితో వేయవద్దని, విద్యుత్ స్తంభాలను పట్టుకోద్దని పేర్కొన్నారు. ఇదే క్రమంలో ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, వేడి నీటిని త్రాగాలని పేర్కొన్నారు. అత్యవసరమైతే పోలీస్‌లకు సమాచారం అందించాలని ఎస్ఐ మండల ప్రజలకు సూచించారు.

## ఏజెన్సీలో గౌడ కులస్థులను ఎస్టీలుగా గుర్తించాలి

### మాజీ మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే మెచ్చాలకు వినతి



*దమ్మపేట, జూలై 20 ప్రభాతవార్త:*

ఏజెన్సీలో గౌడ కులస్థులను ఎస్టీలుగా గుర్తించాలని గౌడ సంఘ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మండలంలోని గండుగులపల్లిలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును, తాటిసుబ్బన్నగూడెంలో శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావులను కలిసి



వినతిపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మారగాని నాగేశ్వరరావు, కాసాని ప్రసాద్, మంగేశ్వరరావు, పెద్దగుండ్ల నర్సింహారావు, బండి ప్రసాద్, కేబుల్ టివి సుబ్బారావు, మడివల్లి వెంకటేశ్వరావు, శ్రీమన్నారాయణ, చీపు జగన్ పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపక ఖాళీల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

*మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త*

జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అతిథి అధ్యాపకులను నియమించుకోవడానికి ధరకాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి సమ్మెట సత్యనారాయణ గురువారం తెలిపారు. ఆయా సబ్జెక్టులలో మహబూబాబాదనలో ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాలలో వృక్షశాస్త్రం, జంతుశాస్త్రం, రాజనీతి శాస్త్రంలో ఒక్కో పోస్టు చొప్పున ఖాళీలు ఉన్నాయన్నారు. బయ్యారం నందు అర్థశాస్త్రం, చరిత్రలో ఒక పోస్టు, గార్లయందు రాజనీతిశాస్త్రం ఒకటి, వృక్షశాస్త్రం ఒకటి, ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికల యందు గణితశాస్త్రం, రాజనీతిశాస్త్రం, చరిత్ర యందు ఒక్కో పోస్టు చొప్పున, ఎంపిహెచ్‌డబ్ల్యూ ఫిమేల్ యందు ఒకటి, తొర్రూరు యందు వృక్షశాస్త్రం ఒకటి, భౌతికశాస్త్రం ఒకటి, నెల్లికుదురులో వాణిజ్యశాస్త్రం ఒకటి, కేసముద్రంలో వృక్షశాస్త్రం, భౌతికశాస్త్రంలకు ఒకటి చొప్పున గూడూరులో రసాయనశాస్త్రం, అర్థశాస్త్రం, హిందికి ఒక్కో పోస్టు ఖాళీగా ఉందన్నారు. కొత్తగూడ నందు హింది ఒక పోస్టు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. ధరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పోస్టుగ్రాడ్యుయేషన్‌లో 50శాతానికి పైగా ఉన్న అర్హులుగా పెర్కొన్నారు. మెరిట్ ఆధారంగా జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా వ్యవహరించి ఖాళీలను భర్తీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.




## వర్షానికి కుంగిన వంతెన



*దమ్మపేట ఏజెన్సీ, జూలై 20, ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో తూర్పు బజారు నుండి ముత్యాలమ్మ తల్లి ఆలయానికి వెళ్లే మార్గంలో గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు వంతెన కుంగిన సంఘటన జరిగింది. దీంతో ఆ సమీపంలో నివశిస్తున్న ప్రజలు భయాందోళలనకు గురువుతున్నారు. గత సంవత్సరమే అక్కడి ప్రజలు గ్రామ పంచాయతీ దృష్టికి మరియు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దీనిపై స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు స్పందించి వంతెన మరమ్మతులు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## 15వ రోజుకు చేరిన జిపి కార్మికుల సమ్మె



*అశ్వారావుపేట రూరల్, జూలై 20 ప్రభాతవార్త:*

పలు డిమాండ్‌ల సాధనలో భాగంగా గ్రామ పంచాయతీ కార్మికులు తలపెట్టిన నిరవధిక సమ్మె గురువారం నాటికి 15వ రోజుకు చేరుకుంది. ఈక్రమంలో స్థానిక సమ్మె శిబిరం నుండి రింగ్‌రోడ్ సెంటర్‌లో గల తెలంగాణ తల్లి విగ్రహం వద్దకు చేరుకొని విగ్రహం వద్ద వినతిపత్రం ఉంచారు. అనంతరం కార్మిక సంఘ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో మాకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. తమకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి జిపి కార్మికులకు చర్చలకు పిలవాలని కోరారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే సమస్యలు పరిష్కారంకోసం పోరాటాలను ఉదృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మట్లకుంట కామేశ్వరరావు, నర్సింహా, నాగేంద్రరావు, కట్ట శ్రీను, రంజిత్ సింగ్, మురళి, నందు పాల్గొన్నారు.

## జిల్లా సదస్సు జయప్రదం చేయాలి

*అశ్వారావుపేట అర్బన్, జూలై 20 ప్రభాతవార్త:*



ఈనెల 24న ఇల్లందులో జరిగే ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి కార్యక్రల జిల్లా సదస్సును జయప్రదం చేయాలని నియోజకవర్గ ఇంచార్జి కొలికపోగు వెంకటేశ్వరావు పిలుపు నిచ్చారు. గురువారం జరగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ బిజెపి ఎస్సీ వర్గీకరణకు హామీ ఇచ్చి 9సంవత్సరాలు అయినా చేయకుండా తాత్సారం చేస్తుందని విమర్శించారు. వర్గీకరణ సాధనలో భాగంగా జరిగే ఈ సదస్సును జయప్రదం కోరారు. ఈ కార్యక్రమంలో ఫకీరయ్య, కాంతారావు, సత్యం, శరత్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.




# మండలంలో విస్తృతంగా పర్యటించిన రామ్మూర్తినాయక్

**-ఏక కాలంలో రూ. 2లక్షల ఋణమాఫీ**

**-బంగారు తెలంగాణే కాంగ్రెస్ లక్ష్యం**

**-50 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక**





*కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 20*

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఒకేసారి రైతులకు రూ. 2లక్షల రైతుఋణమాఫీ అందజేస్తుందని టిపిసిసి సభ్యులు వైరా నియోజకవర్గ నాయకులు ధారావత్ రామ్మూర్తి నాయక్ అన్నారు. సింగరేణి మండల పరిధిలోని గుట్టకింద గుంపు, సూర్యా తండా , బజ్యాతండా, గేటుకారేపల్లి, దుబ్బతండా, కమలాపురం, కారేపల్లిల్లో గురువారం విస్తృతంగా పర్యటించారు. గుట్టకింద గుంపు గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్‌పార్టీ ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్న క్రమంలో పార్టీ విధానాలకు ఆకర్షితులై 50 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరడంతో వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఉండం రాఘవులు, ధనసరి వీరస్వామి, సారయ్య, ప్రవీణ్‌లతో పాటు సుజాత, పాపమ్మ, కోటమ్మల మహిళలతో 50 కుటుంబాలు కాంగ్రెస్‌పార్టీలో చేరినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైరా నియోజకవర్గ వ్యాప్తంగా అనేక ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీలోకి ప్రజలుచేరడంతో పార్టీలో జోష్ పెరిగిందన్నారు. గత 9 సంవత్సరాల పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం పట్ల ప్రజలకు భ్రమలు తొలగిపోయాయని ఇందిరమ్మ రాజ్యం కావాలని కోరుకుంటున్నారని అన్నారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విదానాల ఫలితంగా నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోవ దంతోపాటు మధ్యతరగతి కుటుంబాలకు సిలిండర్ గ్యాస్ బారంగా మారిందన్నారు. స్థానిక పరిస్థితులను అవగాహన చేసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 500లకే గ్యాస్‌సిలిండర్, ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం రూ. 5లక్షలు, మహిళలకు ఉచిత బస్‌సౌకర్యం,నిరుద్యోగులకు రూ. 4000 భృతి, రైతులకు రూ. 15వేలు పెట్టుబడి సాయం, వృద్ధులకు రూ. 4వేల కనీస పెన్షన్‌ను అమలుచేయడానికి సిద ్ధంగా ఉందన్నారు. రైతులకు, యువతకు మహిళలకు నిరుద్యోగులకు శాపంగా మారిన బిఆర్ఎస్‌పాలనను అంతమొందించి బంగారు తెలంగాణ ఏర్పాటుకు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పిసిసి మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, ఎస్‌టి సెల్ అధ్యక్షులు గోపాల్ నాయక్, పోలంపల్లి మాజీ సర్పంచ్ దారావత్ భద్రునాయక్, సురేందర్ మణియార్, పోలగాని శ్రీను, ఓం ప్రకాష్, లాకావత్‌రాజేష్, హనుమ, ఇస్లావత్ రాజేష్, బానోతు సైదులు, అశోక్, రుక్మిణీ, వెంకటమ్మ, గుత్తా గంగయ్య, చాగంటి రామయ్య, ఆవుల వెంకటేశ్వర్లు, అనంతరాములు, ఓం ప్రకాష్‌బూబ్, రాందాస్, మాలోతు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిబాలో అల్బెండజోల్ మాత్రల పంపిణీ



*కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 20*

కారేపల్లిలో గల కస్తూరిబా గాంధీ విద్యాలయంలో గురువారం నులిపురుగుల నివారణ మాత్రలను విద్యార్థినీలకు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారిణి ఝాన్సీసౌజన్య మాట్లాడుతూ రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ఏడాదిలో రెండు దఫాలుగా నులిపురుగుల నివారణ మాత్రలను వేయడం జరుగుతుందన్నారు. పరిశుభ్రత ద్వారానే నగం రోగాలు మనకు సంక్రమించవన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యాలకు అనుగుణంగా విద్యపై దృష్టి సారించాలి

*కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 20*



విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్యాలకు అనుగుణంగా విద్యపై దృష్టి సారించాలని కారేపల్లి ఎస్ఐ పుష్పాల రామారావు అన్నారు. కారేపల్లిలో గల మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్, ఇంటర్ బాలికల, బాలుర సెల్ఫ్ మేనేజ్‌మెంట్ హాస్టల్‌ను గురువారం సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఇంటర్ ప్రథమ సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతిని అందజేసారు. హాస్టల్స్‌లో విద్యార్థులకు సమకూరుస్తున్న బోజన వసతిని పరిశీలించటంతోపాటు మెనూ ప్రకారంగా వారికి అందిస్తున్న నదుపాయాలు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యారంగానికి ప్రాధాన్యత ఇచ్చి మౌలిక నదుపాయాలు కల్పిస్తుందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఉత్తమ పౌరులుగా భవిష్యత్‌ను తీర్చి దిద్దుకోవాలన్నారు. ప్రధానంగా కృషి, పట్టుదల మనోధైర్యంతో ముందుకు సాగాలని కోరారు. నేటి విద్యార్థులే రేపటి భవిష్యత్ పౌరులని సమాజాబివృద్ధే లక్ష్యంగా నడుచుకోవాలని సూచించారు. గ్రామీణ స్థాయినుండి వచ్చే విద్యార్థులు నేడు అనేక పోటీ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్నారని తెలుపుతూ సెల్‌ఫోన్లను వినియోగించకుండా పుస్తకాల పఠనంపైనే దృష్టి సారిస్తే ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ వి. కృష్ణ, సిబ్బంది శంకర్, శ్రీనివాస్, భూక్యా శంకర్ పాల్గొన్నారు.

## మండలంలో ముమ్మరంగా వరినాట్లు



*కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 20*

మండల పరిధిలోని పలు గ్రామాలలో వరినాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. వర్షాలు కురవడంతోపాటు విద్యుత్ మోటార్ల కింద, చిన్న కుంటల కింద వరినాట్లు ప్రారంభం అయ్యాయి. ప్రధానంగా ఆకాశవాయి ( కేవలం వర్షపు నీరు ఆధారంగా వరిసాగు చేస్తారు). మండలంలో అనేక ప్రాంతాలలో సాగు నీటి వనరులు లేకపోవడంతో చిన్న కుంటలు వర్షాల పైనే ఖరీఫ్ సీజన్‌లో ముందుగా వరినాట్లు వేస్తారు. ఈ పంట కేవలం వర్షా ్ల పైనే ఆధారపడి సాగుచేస్తుంటారు మండలంలో సుమారు 6వేల ఎకరాల్లో ప్రతి ఖరీఫ్ సీజన్‌లో వరినాట్లు వేస్తారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటంతో ప్రధానచెరువులు, కుంటల్లోకి వరదనీరు బాగా చేరడంతో రైతులు వ్యవసాయ పనులు ముమ్మరం చేసారు కొన్ని ప్రాంతాలలో వరినారు మళ్ల లేకపోవడంతో వరివిత్తనాలను మొక్కకట్టి నారు మళ్ల చేస్తున్నారు.

# వైరా ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షునిగా పెరుమాళ్ళ

*వైరా,జులై20,ప్రభాతవార్త:*







వైరా ఆర్యవైశ్య కళ్యాణ మండపం నూతన అధ్యక్షునిగా సాకేత్ కృష్ణ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కళ్యాణ మండపంలో గురువారం ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం నంబూరి మధుసూదన్‌రావు అధ్యక్షతన జరిగింది. తదనంతరం కళ్యాణ మండపం కార్యవర్గాన్ని ప్రకటించారు. మండపం గౌరవ అధ్యక్షులుగా వనమా విశ్వేశ్వరరావు, అధ్యక్షులుగా డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శిగా నూకల శ్రీనివాసరావు, కోశాధికారిగా మిట్టపల్లి వెంకటరమణ, ఉపాధ్యక్షులుగా గజ్జల కృష్ణమూర్తి, మిట్టపల్లి నాగి, మిట్టపల్లి నాగేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా వజినేపల్లి చక్రవర్తి, జాయింట్ సెక్రటరీగా రాయపూడి వెంకటేష్, మిట్టపల్లి సతీష్, కొమిరిశెట్టి శ్రీధర్‌లను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు నంబూరి మధుసూదన్‌రావు తెలిపారు. కళ్యాణ మండపం సలహాదారులుగా కొణతాలపల్లి వెంకటసుబ్బారావు, నూకల ప్రసాద్, దొడ్డా సుధాకర్, మిట్టపల్లి సత్యంబాబుతో పాటు పలువురిని నియమించారు. ఈ సందర్భంగా డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి మాట్లాడుతూ తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రతిఒక్కరికీ పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. మండపం అభివృద్ధి కోసం సభ్యులందరితో కలిసి ముందుకు పోతానని, మండప కమిటీ నిర్వాహకులు సమాజ సేవా కార్యక్రమంలో కూడా భాగస్వాములు కావాలని అన్నారు. ఈ సందర్భంగా వైరా లయన్స్‌క్లబ్, వైరా గ్రేట్ విజన్ క్లబ్, వాసవి క్లబ్, ఆర్యవైశ్య పట్టణ, మండల మహిళా సంఘాలు, పట్టణ యూత్ సంఘాల సభ్యులు అభినందనలు తెలియజేశారు.

## ఇళ్ళ స్థలాలు, ఇళ్ళు మంజూరు చేయాలి

*వైరా,జులై20,ప్రభాతవార్త:*

ఇళ్ళ స్థలాలు లేని నిరుపేదలకు స్థలాలు మంజూరు చేసి గృహలక్ష్మి పథకం క్రింద లబ్దిదారులకు రూ.5లక్షలు కేటాయించాలని, లబ్దిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో గురువారం తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. వైరా మండలం కొండకొడిమ, రెబ్బవరం, విప్పలమడక, అష్టగుర్తి, గరికపాడు, ఖానాపురం గ్రామాల్లో నిర్మాణంలో ఆగిపోయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు పూర్తి చేసి నిరుపేదలకు అందించాలన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, భూక్యా వీరభద్రం మాట్లాడుతూ నియోజకవర్గానికి 5వేలు గృహలక్ష్మి పథకంలో మంజూరు చేయాలని, ముఖ్యమంత్రి కెసిఆర్ ఇంటి స్థలం ప్రభుత్వం కొనుగోలు చేసి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు నిర్మాణం చేసి లబ్దిదారులకు ఇస్తామని చెప్పిన మాట ఆచరణలో సాధ్యం కాలేదని, సొంత స్థలాలు ఉన్నవారికి గృహలక్ష్మి పథకం క్రింద రూ.5లక్షలు అందించాలన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తోట నాగేశ్వరరావు, తూము సుధాకర్, రమణ, బాణాల శ్రీనివాసరావు, ఒర్సు సీతారాములు, తోట క్రిష్ణ, యనమదినద రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వైరా రిజర్వాయర్‌ను పరిశీలించిన సిఐ సాగర్

*వైరా,జులై20,ప్రభాతవార్త:*

గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపధ్యంలో వైరా సిఐ ఎన్.సాగర్ గురువారం పోలీస్ సిబ్బందితో కలిసి రిజర్వాయర్ నీటిమట్టాన్ని పరిశీలించారు. ప్రస్తుతం రిజర్వాయర్ నీటిమట్టం 15.3 అడుగులు ఉంది. మరో రెండు, మూడు రోజులు కురిసిన అవకాశం ఉన్నందున ముందస్తు చర్యల్లో భాగంగా రిజర్వాయర్ వద్ద నీటిప్రవాహాన్ని సిఐ సాగర్ పరిశీలించి లోతట్టు ప్రాంతాల్ల గ్రామాల పట్ల తీసుకోవాల్సిన చర్యలపై అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.






# బేతుపల్లి చెరువుకు జల కళ

## వేంసూరు మండల చెరువులకు నీటి విడుదల

### నీటిని వదిలిని ఎంపిపీ, ఐబి ఇఇ

సత్తుపల్లి, జూలై 20, ప్రభాతవార్త: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంగా గత మూడు రోజుల నుండి ఎడతెరపి లేకుండా కురుస్తున్న

వర్షాలకు సత్తుపల్లి మండలం, బేతుపల్లి చెరువుకు పూర్తి స్థాయిలో నీరు చేరి జల కళ ఏర్పడింది. ఈ చెరువు 16 అడుగులు నీరు చేరేటప్పటికి అలుగు పడి దిగువ ప్రాంతాలకు నీరు వృథాగా వెళ్తుంది. నీటి పారుదలశాఖ అధికారులు చెరువు అలుగు పడకుండా ముందు జాగ్రత్తగా కరువు కాటకాలకు నిలయంగా వేంసూరు మండలంలోని చెరువులకు సాగునీరు అందించేందుకు ఎన్టీఆర్ వరద కాలువ ద్వారా గురువారం నీటిపారుదలశాఖ ఇఇ ఎస్. శ్రీనివాసరెడ్డి, వేంసూరు ఎంపీపీ పగుట్ల వెంకేశ్వరరావు, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాల వెంకటరెడ్డి మరియు డీసీసీబి డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డిలు గంగమ్మకు ప్రత్యేక పూజలు చేసి నీటిని విడుదల చేశారు. గత



మూడు రోజుల నుండి కురుస్తున్న ఈ వర్షాలకు ఎగువ ప్రాంతమైన మల్లెపూల వాగు నుండి బేతుపల్లి చెరువుకు 530 క్యూసెక్కుల నీరు వస్తుంది. వచ్చినటువంటి ఈ నీటిని చెరువుకు అలుగు పడకుండా దిగువ చెరువులైన వేంసూరు మండలంలోని 45 చెరువులకు, సత్తుపల్లి మండలంలోని 6 చెరువులకు ఈ నీటిని విడుదల చేస్తున్నట్లు ఐబి ఇఇ శ్రీనివాసరెడ్డి ప్రభాతవార్తకు తెలిపారు. నీటి ఆధారం లేని వేంసూరు మండలంలోని 48 చెరువుల కింద 6 వేల ఎకరాల భూమి సాగు చేయడానికి ఈ ఎన్టీఆర్ వరద కాలువ ద్వారా వెళ్లే నీరు పంటలు సాగు చేయడానికి రైతులకు వీలు పడుతుందని, సత్తుపల్లి మండలంలోని 6 చెరువులకు ఈ



కాలువ ద్వారా నీరు చేరతాయని ఈ చెరవుల కింద 2వ వేల ఎకరాల భూముల పంటలు సాగు చే యడానికి వీలు పడుతుందని ఇఇ తెలిపారు. ఈ రోజు వదిలిన నీరు వేంసూరు మండలంలోని చెరువులకు శుక్రవారం సాయంత్రం నుండి చేరుకోవడం జరుగుతుందని ఇఇ తెలిపారు. ఈ నీటిఇ విడుదల చేయడం వల్ల వేంసూరు రైతాంగం ఆనందోత్సవాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఐబి డిఇ మరియన్న , పలువురు రైతులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ గడపగడపకు ప్రచారం



సత్తుపల్లి, జూలై 20, ప్రభాతవార్త: మండల పరిధిలోని గంగారం, రామగోవిందాపురం గ్రామాలలో టిపిసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు, ఏఐసిసి సభ్యులు, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ ఆదేశాల మేరకు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుల తోట రాజేష్ ఆధ్వర్యంలో బూత్ జోడో .. యూత్ జోడో కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పై గ్రామాలలో గడపగడపకు వెళ్లి ఏఐసీసీ నాయకులు రాహుల్ గాంధీ వరంగల్‌లో జరిగిన సభలో ప్రకటించిన వరంగల్ డిక్లరేషన్‌ను ప్రజలకు రాజేష్ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజవర్గ యూత్ కాంగ్రెస్ ఇంచార్జి మణి, ఆ పార్టీ నాయకులు బాల చెన్నారావు, కృష్ణ, ఆకాశ్, నారాయణరావు, సాయి తదితరులు పాల్గొన్నారు.


## 22న సత్తుపల్లి గ్రామంలో పొంగులేటి, సంభాని పర్యటన

సత్తుపల్లి, జూలై 20, ప్రభాతవార్త: ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ లు ఈ నెల 22వ తేదీన నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లికి రానున్నట్లు ఆ పార్టీ మండల,పట్టణ అధ్యక్షులు శివ వేణు, కొత్రపాటి సాల్మన్‌రాజు తెలిపారు. మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బీఆర్ ఎస్ పార్టీ నుండి ఇటీవల ఏఐసిసి నాయకలు రాహుల్ గాంధీ సమక్షంలో ఖమ్మంలో జరిగిన పెద్ద బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.పొంగులేటి ఆ పార్టీలో చేరిన అణతి కాలంలోనే ఆ పార్టీ అదిష్టాన వర్గం పొంగులేటి సామర్థ్యాన్ని గుర్తించి టీపీసీసి క్యాంపియన్ కమిటీ కో కన్వినర్‌గా ఆయనకు బాధ్యతలు



అప్పగించింది. రాష్ట్ర స్థాయిలో ఎన్నికల కమిటీ ప్రచార కో కమిటీ కన్వీనర్‌గా పొంగులేటి బాధ్యతలు స్వీకరించిన తరువాత శనివారం తొలిసారిగా సత్తుపల్లి పర్యటనకు వస్తున్న సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని నిర్వహించ తలపెట్టినట్లు నిర్వాహకు లు తెలిపారు. పట్టణంలోని సాయంత్రం 3. గంటలకు పొంగులేటి శ్రీనివాసరెడ్డి , మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్‌కు వెంగళరావు నగర్ నుండి భారీ ర్యాలీగా సిద్దారం రోడ్డు నందు లక్ష్మీ ప్రసన్న పంక్షన్ హాలుకు తీసుకొచ్చి అక్కడ పెద్ద ఎత్తున సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్‌లో చేరిన అనంతరం ఆయన రాష్ట్రస్థాయిలో ఎన్నికల ప్రచార కో కన్వినర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆయనకు స్వాగతం పలికేందుకు నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని పార్టీ మండల,పట్టణ అధ్యక్షులు శివ వేణు, కొత్రపాటి సాల్మన్‌రాజు కోరారు.

## విస్తారంగా వర్షాలు.. ఆనందంలో రైతులు...



కల్లూరు, జులై 20, ప్రభాతవార్త: కల్లూరు మండల పరిధిలోని గత నాలుగు రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున రైతులు ఆనందంలో ఉన్నారు. మండలంలో 44 వేల ఎకరాల్లో పత్తి, వరి పంటలు సాగులో నిమఘ్నమైయున్నారు. ప్రస్తుతం మండలంలో పత్తి పంట మూడు వేల ఎకరాల్లో సాగు చేస్తున్నారు. వరి పంట వ్యవసాయ బోర్లు, నేల బోర్లు, చెరువులు, కుంటల క్రింద సుమారుగా 10 వేల ఎకరాల్లో వరి పంట కొనసాగిస్తున్నారు. మిర్చి పంటకు ప్రస్తుతం నార్లు పోసి సిద్దంగా ఉంచారు. సాగర్ ఆయకట్టులో 33 వేల ఎకరాల్లో జిలుగులు, పెసర తదితర పంటలు భూసారం పెంచేందుకు సిద్దం కాగా సాగర్ నీటి కోసం ఆయకట్టు ఎదురుచూస్తుంది. చెరువులు, కుంటలు, వ్యవసాయ బోర్లు, నేల బోర్లు ఆయకట్టు పరిధిలో రైతులు ఆనందంలో ఉన్నారు.

## రైతు బీమా నమోదు చేసుకోండి

తల్లాడ, జులై 20, ప్రభాతవార్త: తల్లాడ మండల పరిధిలోని రైతులంతా రైతు బీమా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి యండి. తాజుద్దీన్ తెలిపారు. 2023 సంవత్సరానికి సంబంధించి రైతు బీమా నమోదు కార్యక్రమం ప్రారంభమైందని, ఎవరైతే జూన్ 18 వరకు పట్టాదార్ పాస్‌పుస్తకం వచ్చిన 18 నుండి 59 సంవత్సరాలు ఉన్న రైతులు మీ ఆధార్‌కార్డు,



నామిని ఆధార్ కార్డు, తెలంగాణ ప్రభుత్వం జారీచేసిన పట్టాదార్ పాస్‌బుక్ తీసుకుని రైతు బీమా నమోదు పత్రం నింపి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి ఇచ్చి రైతు బీమా నమోదు చేసుకోవాలని తెలిపారు. గతంలో రైతు బీమా దరఖాస్తు చేసుకున్న రైతులు మళ్ళీ దరఖాస్తు పెట్టుకోవాల్సిన అవసరం లేదని ఏఓ తెలిపారు.

## కొనసాగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె

పెద్దవూర, జూలై 20 ప్రభాతవార్త: తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల రాష్ట్ర జెఏసి పిలుపు మేరకు 15వ రోజు సమ్మెలో భాగంగా నల్లగొండ జిల్లా పెద్దవూర మండల గ్రామపంచాయతీ కారి ్మకుల వర్షాన్ని కూడ లెక్కచేయ్యకుండా ఎదో ఒకటి న్యాయం జరిగేదాక సమ్మెను ఆపేదిలేదని అన్నారు. కావాలంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ా కొం డ్రెడ్డి మంగారెడ్డి, ఊర ప్రభాకర్,

## సురేష్‌బాబు ప్రథమ వర్ధంతి



పెనుబల్లి, జులై 20, ప్రభాతవార్త: కీ.శే. నల్లమోతు సురేష్ బాబు ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి భార్య సునీల అభయా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం పెనుబల్లి ప్రభుత్వాసుపత్రిలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అభయా లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు వేముల నరసింహారావు, అధ్యక్షులు మేడా రామారావు, సెక్రటరి ఈమని వెంకట్రావు, ఉపాధ్యక్షులు కుర్రే సాంబిరెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్మన్లు వంగా నరసింహస్వామి, చలమాల నరసింహారావు, గునగంటి లక్ష్మీనారాయణ, చలమాల సంధ్యారాణి, తాళ్ళూరి వెంకటేశ్వరరావు, లెనిన్, కోటేశ్వరరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, బుక్కా కృష్ణవేణి, మేకతొట్టి కాంతయ్య, డాక్టర్ రంజిత్, హెడ్ సిస్టర్ లిల్లీ, గోగినేని రమేష్ హాజరై సురేష్‌బాబు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

## ఓటర్ల జాబితా సవరణకు అక్టోబర్ చివరి అవకాశం

కల్లూరు, జులై 20, ప్రభాతవార్త: ఓటర్ల జాబితా సవరణకు అక్టోబర్ చివరి అవకాశం ఉందని తహాశీల్దార్





బాబ్జి ప్రసాద్ తెలిపారు. కల్లూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో బూత్ స్థాయి అధికారులకు ఓటర్ల జాబితాపై అవగాహన, శిక్షణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల, గ్రామాల్లో రాజకీయ ప్రజాప్రతినిధులతో సమన్వయంగా ఉండి ఓటర్ల జాబితాకు సహకరించాలని బిఎల్ఓలను కోరారు. డిసెంబర్‌లో శాసనసభ ఎన్నికలు ఉన్నందున బిఎల్ఓలందరూ ఎన్నికల నిర్వహణ, ఓటింగ్ ఏజెంట్లు నియామకం రాజకీయ ప్రతినిధులతో సమన్వయం ఓటర్ల జాబితా సవరణలు, రాబోయే ఎన్నికల్లో బిఎల్ఓలకు ప్రవర్తన నియామవళి తదితర అంశాలపై శిక్షణ అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బూత్ స్థాయి అధికారులు, పర్యవేక్షకులు ఎఎస్ కవిత, ఆర్ఐలు స్టాలిన్, అన్వర్, సర్వేయర్ కిరణ్, సిబ్బంది మారయ్య తదితరులు పాల్గొన్నారు.

# డ్రమ్ సీడర్ విధానంతో అధిక పంట దిగుబడులు

-జిల్లా వ్యవసాయశాఖ అధికారిణి ఎం.విజయనిర్మల వెల్లడి

-స్వల్పకాలిక రకాలను ఎంపిక చేసుకోండి

-శాస్త్రవేత్త డాక్టర్ హేమంత్‌కుమార్ వెల్లడి





*నేలకొండపల్లి, జూలై 20 ప్రభాతవార్త:*

వరి సాగులో రైతులు డ్రమ్ సీడర్ విధానాన్ని పాటించాలని, తద్వారా అధిక పంట దిగుబడులు సాధించవచ్చునని జిల్లా వ్యవసాయశాఖ అధికారిణి ఎం.విజయనిర్మల వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి లోని శ్రీవాసవి భవన్ నందు భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సు ప్రారంభానికి ముందు తొలుత జ్యోతి ప్రజ్వలనను ఆమె చేసారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిధి ఎం.విజయనిర్మల మాట్లాడుతూ వ్యవసాయ సాగులో ఖర్చులు పెరిగిన ప్రస్తుత పరిస్థితులలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు అందిపుచ్చుకుని తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులు సాధించాలని ఆమె చెప్పారు. యాంత్రీకరణ సాగు విధానాన్ని రైతులు అనుసరించాలని ఆమె చెప్పారు. వ్యవసాయ సాగులో వస్తున్న మార్పులకు అనుగుణంగా రైతులు ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలని ఆమె తెలిపారు. వైరా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, శాస్త్రవేత్త డాక్టర్ జే.హేమంత్‌కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత వ్యవసాయ సీజన్ కొంత ఆలస్యంగా ప్రారంభమైనందున రైతులు స్వల్పకాలిక రకాలను ఎంచుకుని తక్కువ కాలంలో ఎక్కువ దిగుబడులు సాధించే విధంగా తగిన జాగ్రత్తలు చేపట్టాలన్నారు. నేలకొండపలి్ల మండలంలో 25వేల ఎకరాలలో రైతులు ప్రతి ఏడాది వరి సాగు చేస్తుండగా సీజన్ ప్రారంభంలో వర్షాభావ పరిస్థితుల కారణంగా ప్రస్తుతం 12వేల ఎకరాలలో మాత్రమే రైతులు వరి సాగు చేసేందుకు నారుమడులు పోసారని ఆయన చెప్పారు. మిగిలిన 12వేల ఎకరాలలో రైతులు స్వల్పకాలిక రకాలను ఎంపిక చేసుకోవడం ద్వారా మాత్రమే రబీ సీజన్‌లో రెండవ పంటకు ఆలస్యం కాకుండా సకాలంలో పంటలు పండించేందుకు సాధ్యమౌతుందని ఆయన చెప్పారు. రైతులకు పలు అంశాల పైన ఆయన అవగాహన కల్పించారు. ఈ సదస్సులో జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమశాఖ అధికారిణి జి.అనసూయ, ఖమ్మం సహాయ మత్స్య సంచాలకులు డి.ఆంజనేయస్వామి, కూసుమంచి ఏడిఏ ఎస్.విజయచందర్, శాస్త్రవేత్తలు కే.రుక్మిణీదేవి, డాక్టర్ టి.రవికుమార్, డాక్టర్ టి.భరత్, నాగస్వాతి, ఉద్యావన అధికారి డాక్టర్ ఏ.వేణు, నేలకొండపలి్ల గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, కూసుమంచి ఉద్యానవన అధికారిణి పి.అపర్ణ, మండల ఏవో కే.అరుణకుమారి తదితరులు ప్రసంగించారు. భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు పాలడుగు పూర్ణచంద్రప్రసాదు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో సొసైటీ కోశాధికారి తెల్లగొర్ల చిన్నలింగస్వామి, సభ్యులు గెల్లా జగన్‌మోహన్‌రావు, కనపర్తి నాగేశ్వరరావు, మచ్చా రఘుపతిరావు, ఏటుకూరి వెంకట రామారావు, నెల్లూరి వీరబాబు, వెల్లంపల్లి శ్రీనివాసరావు, పచ్చా తిరుపతయ్య, వల్లంచెట్ల భాస్కరరావు, భవనాసి దుర్గారావు, వాసంశెట్టి లక్ష్మయ్య, పీర్లెస్ చారీ, పొన్నగాని శ్రీనివాసరావు, మచ్చా రేణుక, పాలడుగు జయలలిత, ఉజ్వల, జ్వాల, లక్ష్మీ, జాన్సీ, గుడవర్తి నాగేశ్వరరావు,

ఏటుకూరి రామారావు, కేవి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లిలో ఎడతెరిపి లేకుండా రోజంతా వర్షం

## ఉద్భృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు





*కామేపల్లి, జూలై 20 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలంలో గురువారం రోజంతా కుండపోతగా వర్షం కురిసింది. బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి కారణంగా ఎడతెరపి లేకుండా చలి గాలులలతో కూడిన వర్షం కురిసింది. దీంతో వరద నీరు భారీగా వచ్చి చేరడంతో వాగులు, వంకలు, కుంటలు నీటితో నిండి ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. సాగునీటి వనరులు నీటితో నిండి జలకళను సంతరించుకోవడంతో అన్నదాతల్లో, వ్యవసాయ కూలీల్లోనూ ఆనందం వెల్లి విరుస్తుంది. కాగా కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహాశీల్దార్ కోట రవికుమార్, ఎంపిడివో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి, ఎంపివో జివిఎస్, ఎస్సై అన్నం కిరణ్‌కుమార్ కోరారు. అత్యవసరమైతే తప్ప ఇండ్ల నుండి ప్రజలు బయటకు రావద్దని కోరారు. విత్యుత్ ప్రమాదాల పట్ల కూడా ప్రజలు, రైతులు, వినియోగదారులు తస్మాత్ జాగ్రత్త అన్నారు.

# వర్షాలు వరి పంటకు సరిపోతాయి

## వెదజల్లు సాగు పద్ధతిపై రైతులకు ఏడిఏ,ఏవోలు అవగాహన





*కామేపల్లి, జూలై 20 ప్రభాతవార్త :*

జాస్తిపల్లి గ్రామ రెవిన్యూ పరిధిలోని చల్లగుండ్ల ప్రభాకర్ రైతు పొలంలో నేరుగా వరి వెదజల్లు సాగు విధానం పై రైతులకు అవగాహన కల్పించారు. దమ్ము చేయకుండా నేరుగా విత్తే వరి సాగు విధానంలో ఖమ్మం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఏ.శ్రీనివాసరావు, మండల వ్యవసాయ శాఖాధికారి బి.తారాదేవిలు పలు సలహాలు, సూచనలు చేశారు. తొలకరి వర్షాలతో మొలకెత్తిన గత సీజన్ వరి విత్తనాలను భూమిలో దుక్కి చేసుకోవాలని, సరైన దుక్కులు చేసుకొని ఎకరాకు 1నుండి 12కిలోల విత్తనం చల్లుకోవాలని, విత్తిన 48గంటల లోపు పెండి మిథాలిన్ 1.2లీటర్ల కలుపు మందుకు 200లీ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని, సాధారణంగా వానాకాలం వర్షాలు వరి పంటకు సరిపోతాయి. కానీ వారం రోజులు కన్నా ఎక్కువ పెట్ల ఉంటే నీటి తడుగులు ఆవ్వాల్సి ఉంటుంది .కలుపు 2 నుంచి 4ఆకు దశలో ఉన్నప్పుడు ట్రయాఫోమెన్ +ఇథాక్సి సల్ఫొరాన్ 90గ్రాములు లేదా ఫెనాక్సులం + సైహలోపాస్ బ్యూటైల్ 800మిల్లీ లీటర్లు ఎకరాకు పిచికారి చేసుకోవాలని, పిలక దశ నుంచి పొట్ల దశ వరకు ఒక ఇంచు పూర్తి గింజ గట్టి పడే వరకు రెండు ఇంచుల నీరు నిలువగెట్టాలన్నారు.

**- ఈ విధానం వల్ల ప్రయోజనాలు.....**

వానాకాలం వర్షాలకు సద్వినియోగం చేసుకొని సకాలంలో వరిని విత్తుకోవడం ద్వారా యాసంగిలో ఆరుతడుల పంటలు సాగు చేసుకోవడానికి అనుకూలంగా ఉంటుందని, నారుమడి పెంచే ఖర్చు లేదు, నాటు వేయ వలసిన అవసరం లేదు. విత్తనం అవుతాడు. సగానికి సగం తగ్గించవచ్చు. ఈ పద్ధతి కాల్వలు చెరువులు కింద సాగుకు అత్యంత అనుకూలంగా ఉంటాయి. అనంతరం పత్తి పంటలను పరిశీలించిన పత్తి పంటలో పంట వేసిన 20, 40, 60, 80రోజులలో 25కిలోల యూరియా, 10 కిలోల 4సార్లు మొక్కఉ అందించాలని, పై పాటుగా డీఏపీ లేదా కాంప్లెక్స్ లాంటి ఎరువులను వాడకూడదని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి బి.జగదీశ్వర్, రైతులు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గేదెల కోసం రైతులు పంచాయతీ కార్యాలయాన్ని సంప్రదించండి

*కామేపల్లి, జూలై 20 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ఊట్కూర్ గ్రామ పంచాయితీ బందెల దొడ్డిలో గత 12రోజులుగా 2గేదెలు, 2దూడలు ఉన్నాయని వాటికి సంబంధించిన వారు గ్రామ పంచాయితీ కార్యాలయంను సంప్రదించాలని సర్పంచ్ కోడెం సులోచన, పంచాయితీ కార్యదర్శి రవిలు గురువారం కోరారు




# హాస్పిటల్‌లో వైద్య సిబ్బందిని వెంటనే నియమించాలి: అల్లిక




*నేలకొండపల్లి, జూలై 20 ప్రభాతవార్త:*

నేలకొండపలి్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు తగినంత వైద్య సిబ్బందిని వెంటనే నియమించాలని బిఎస్‌పి పాలేరు నియోజకవర్గం ఇంఛార్జ్ డాక్టర్ అల్లిక వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. గురువారం నేలకొండపలి్ల లోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంను ఆయన సందర్శించారు. వర్షాల కారణంగా వ్యాపిస్తున్న వ్యాధుల పై సిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ కే.రాజేష్‌తో ఆయన చర్చించారు. హస్పిటల్‌లోని సౌకర్యాల పై ఆయన ఆరా తీసారు. హస్పిటల్‌లో కనీస సౌకర్యాలు లేకపోవడం పట్ల ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేసారు. కాన్పులు చేసేందుకు గైనకాలజిస్టు లేకపోవడం, ప్రధాన రహదారి ప్రక్కనే ఉన్న హస్పిటల్‌లో రోడ్డు ప్రమాద బాధితులకు వైద్యం చేసేందుకు ఆర్థోపెడిక్ వైద్యుడు లేకపోవడం పట్ల ఆయన ఆవేదన చెందారు. ఎక్స్‌రేగది, స్కానింగ్ గది కూడా నిర్మించకపోవడం, ఆపరేషన్ థియేటర్ ఉన్నా వైద్యులు లేకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. ప్రభుత్వం వెంటనే హస్పిటల్‌లో తగిన వసతులు, వైద్యులను, వైద్య సిబ్బందిని తక్షణమే నియామకం చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా ఇంఛార్జ్ పిసి వీరస్వామి, మండల కమిటీ అధ్యక్షుడు వి.రమేష్ , పాలేరు నియోజకవర్గం మాజీ ఇంఛార్జ్ బి.పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## అరణ్యవాసం వదిలి జనసంద్రంలోకి వన్యప్రాణులు

*తిరుమలాయపాలెం, జూలై 20, ప్రభాతవార్త :*

ఎక్కడో అడవి ప్రాంతాలలో పార్కులలో సినిమా టీవీలలో





ప్రత్యక్షమయ్యే వన్యప్రాణులు ఆకస్మాత్తుగా పిండిప్రోలు శివాలయం ఎదురుగా వ్యవసాయ భావిలో ప్రత్యక్షం కావటం పరిసర ప్రాంతాల ప్రజలకు ఆశ్చర్యానికి గురిచేసింది. అటవీ ప్రాంతంలో గ్రానైట్ క్వారీలలో బ్లాస్టింగ్ శబ్దాలతో అరణ్యవాసం వదిలి జనసంద్రంలోకి వన్యప్రాణులు వస్తున్నాయని, వాటి మనుగడను కాపాడాలని జంతు ప్రేమికులు కోరుకుంటున్నారు. పిండిప్రోలు శివాలయం ఎదురుగా వ్యవసాయ భావిలో జింక ప్రత్యక్షం కాగా గమనించిన గ్రామస్తులు స్దానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు అటవీ శాఖాధికారులకు సమాచారం ఇవ్వగా ప్రమాదవశాత్తు రాత్రి సమయంలో జింక భావిలో పడి ఉంటుందని జింకను బావిలో నుంచి బయటకి తీసి అటవీ శాఖాధికారులు జింకను స్వాధీనపరుచుకొని తీసుకువెళ్లారు. పిండిప్రోలు గ్రామ పరిసర ప్రాంతాల్లో అటవీ ప్రాంతం ఉండటంతో వన్యప్రాణులు గ్రానైట్ క్వారీల శబ్దాలతో వన్యప్రాణులు బయటికి వచ్చి వేటగాళ్ళ ఉచ్చులకు బలి అవుతున్నాయి. ఈ ప్రాంతంలో జింకలు నెమలి, పక్షులు అడవి పందులు, కుందేళ్ళు ఎన్నో వన్య ప్రాణులను వేటగాళ్ళు వేటాడుతూ సొమ్ము చేసుకుంటున్నారు. దీన్ని అరికట్టకపోతే బావితరాలకు పుస్తకాలలో టీవీలలో కొన్ని ప్రాణులను చూపించడం జరుగుతందని జంతు ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వన్య ప్రాణులను వేటిడితే కఠిన శిక్షలు తీసుకోవాలని ప్రభుత్వాలు సూచిస్తున్నాయి.

# మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు, దళ సభ్యుడి అరెస్టు

## - వివరాలు వెల్లడించిన ఎస్పీ వినీత్



కొత్తగూడెం క్రైం, జూలై 20 - ప్రభాతవార్త: నిషేధిత మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు, దళ సభ్యుడిని అరెస్టు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ వినీత్ తెలిపారు. చర్ల పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసులు, 141 బెటాలియన్ సీఆర్పీఎఫ్ సిబ్బంది సంయుక్తంగా చర్ల బస్టాండ్ వద్ద నిర్వహించిన వాహన తనిఖీల్లో నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన ఇద్దరు మావోయిస్టు అజ్ఞాత దళ సభ్యులను అరెస్టు చేయడం జరిగిందని చెప్పారు. అశ్వాపురం మండలం చింతిర్యాల గ్రామానికి చెందిన తోట సీతారామయ్య అలియాస్ కృష్ణయ్య అలియాస్ సంజీవ్, జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామానికి చెందిన పాదం రాజ్‌కుమార్ అలియాస్ అమరేందర్‌గా గుర్తించారు. వీరి వద్ద నుంచి మావోయిస్టు పార్టీ విప్లవ సాహిత్యం, 22 రివాల్వర్, 6 లైవ్ రౌండ్స్ 22 క్యాలిబర్‌లు, రూ.3.40 లక్షలు నగదు, రెండు సెల్‌ఫోన్‌లు, మెమోరి కార్డు 1, పెన్ డ్రైవ్ 1ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ నాయకత్వం ఆదేశాల మేరకు పుల్లూరి ప్రసాద్‌రావు అలియాస్ చంద్రన్న మావోయిస్టు రాష్ట్ర కమిటీ సభ్యుడు అయిన తోట సీతారామయ్యను హైదరాబాద్‌కు వెళ్లి రహస్యంగా పార్టీ సానుభూతి పరులను, ప్రజా సంఘాల సభ్యులను కలుస్తూ సీపీఐ మావోయిస్టు పార్టీ సాహిత్యం ద్వారా వారిని ఉత్తేజపరుస్తూ మావోయిస్టు పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చురుకుగా పార్టీ కోసం పనిచేసే విధంగా తనని పనిచేయమని ఆదేశించగా అదే విధంగా తన రక్షణ కోసం ఒక 22 రివాల్వర్, 6 తూటాలు, ఖర్చు నిమిత్తం రూ.3.40 లక్షలు ఇచ్చారని, బుధవారం రాత్రి బయల్దేరి భీమారం వదనద పడుకొని చంద్రన్న ప్రొటెక్షన్ టీం సభ్యుడైన సురేష్‌తో బైక్‌పై ఉదయం బయల్దేరి చర్లకు వచ్చినట్లు తెలిసింది. సరిహద్దు గ్రామాల్లో ప్రజలు మావోయిస్టు పార్టీ అకృత్యాలను గమనించాలని, కలిసికట్టుగా ఉండి వారిని గ్రామాల్లోనికి రానివ్వకుండా అడ్డుకొని వారికి ఎలాంటి సహాయ సహకారాలు అందించవద్దని కోరుతున్నామన్నారు. నిషేధిత మావోయిస్టు పార్టీలో పనిచేసే సీనియర్ క్యాడర్ నాయకులు సైతం పోలీసుల చేత అరెస్టు కాండుతున్నారని, నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీలో పనిచేసే ఇతర అగ్ర నాయకులు, దళ సభ్యులు, పోలీసుల ఎదుట స్వచ్ఛందంగా లొంగిపోవాలని అన్నారు. మావోయిస్టు పార్టీ నుంచి బయటికి వచ్చి జనజీవన స్రవంతిలో కలవాలని అనుకునే వారు స్వచ్ఛందంగా కానీ, బంధుమిత్రుల ద్వారా కానీ తమ దగ్గరలోని పోలీస్ స్టేషన్‌లో లేదా జిల్లా పోలీస్ ఉన్నతాధికారులను కానీ సంప్రదించాలని ఆయన కోరారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## మరో 3రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశాలు

## టోల్ ఫ్రీ నెంబర్ 1077ఏర్పాటు : జిల్లా కలెక్టర్ విపీ గౌతమ్



ఖమ్మం, జూలై 20, ప్రభాతవార్త : జిల్లాలో భారీ వర్షాల దృష్ట్యా అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ విపీ గౌతమ్ అన్నారు. .జిల్లాలో 3రోజుల పాటు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపినందుకున అధికారు లంతా అప్రమత్తతో అందుబాటులో ఉండాలని ఆయన ఆదేశించారు. జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు ప్రజలు సహాయానికి ఫోన్ నెం. 9063211298, టోల్ ఫ్రీ నెం. 1077కు కాల్ చేయాలని ఫోన్ నెంబర్‌కు వాట్సాప్ కూడా చేయవచ్చని ఆయన తెలిపారు. మున్సిపల్ పరిధిలో అధిక శాతం పురాతన, శిథిల భవనాల గోడలు కూలే పరిస్థితులు ఉంటే వాటిని గుర్తించి నివాసితులను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాల న్నారు. చెరువులు, వాగుల్లోకి ప్రజలు వెళ్ళకుండా అధికారులు అప్ర మత్తం చేయాలన్నారు. జిల్లాలో విద్యుత్ సరఫరాకు ఏలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ పునరుద్ధరణ చర్యలు వేగవంతంగా చేపట్టాలని ఆయన అన్నారు. పరిస్థితులు మెరుగుపడే వరకు చెరువులు, వాగుల వద్ద చేపలు పట్టడానికి అనుమతించవద్దని ఆయన అన్నారు. కల్వ ర్టులు, రోడ్లపై ప్రవాహాలు ఉన్న చోట రహదారిని మూసి వేయాలని ప్రజలు దాటకుండా భద్రతా చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. ఏలాంటి ప్రాణ, ఆస్తి, జంతునష్టం వాటిల్లకుండా ఎప్ప టికప్పుడు అప్రమత్తంగా ఉండేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా ప్రతి మంగళ, శుక్ర వారాలు డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు.

# పారదర్శకమైన ఓటరు జాబితా తయారు చేయాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా

కొత్తగూడెం, జూలై 20 - ప్రభాతవార్త: రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని స్పష్టమైన, పారదర్శకమైన తప్పులు లేని ఓటరు జాబితా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా అన్నారు. గురువారం కలెక్టరేట్ నుంచి ఫోటో ఎలక్టోరల్ రోల్స్, ప్రత్యేక ఓటరు సవరణ 2023పై ఎలక్ట్రో రిజిస్ట్రేషన్ అధికారులు, సహాయ ఎలక్ట్రో రిజిస్ట్రేషన్ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు చేయునప్పుడు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఇంటింటి సర్వేలో గుర్తించిన అర్హులైన ఓటర్లకు ఓటు హక్కు కల్పన వచ్చిన ధరఖాస్తులు ఆన్‌లైన్ పూర్తి చేయాలన్నారు. ఫారం 6, ఫారం 7, ఫారం 8ల ద్వారా నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితాలో మార్పులు, చేరునపలు, మరణించిన ఓటరు తొలగింపు ధరఖాస్తులు విచారణ ప్రక్రియ పూర్తి చేయా లని అన్నారు. ఫారం 8లో గుర్తించిన కరెక్షన్స్ అప్పన్ల, చిరు నామా మారునపలు, పీడబ్ల్యూడీ మార్కింగ్ తదితర అప్పన్ల గురించి ఓటర్లకు వివరించాలన్నారు. బీఎల్‌వో యాప్‌లో ఓటరు వివరాల నమోదులో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో ఎలక్ట్రో రిజిస్ట్రేషన్, సహాయ ఎలక్ట్రో రిజిస్ట్రేషన్ అధికారులు పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రాల్లో ఏర్పాట్ల పర్యవేక్షణ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : అంతకు అంతకు పెరుగుతున్న గోదావరి నీటి మట్టంపై దుమ్ముగూడెం మండల తహసిల్దార్ మణిధర్, ఎంపీడీవో జీ.ముత్యాలరావులు ప్రజలను అప్రమత్తం చేశారు. గురువారం గోదావరి నది పరివాహక గ్రామాలైన, సున్నంబట్టి, కాశీనగరం, పర్ణశాల గ్రామాల్లో పర్యటించి గ్రామస్తులతో మాట్లాడారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు, వరదలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇంకా రెండు, మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అలాగే గోదావరి వరద ఉధృతి పెరిగితే గోదావరి పరివాహక గ్రామాలకు చెందిన ప్రజలు పునరావాస కేంద్రానికి తరలివెళ్ళాలని అధికారులు ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా మంగువాయిబాడువా గ్రామంలో ఉన్న గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలల్లో వరద బాధిత పునరావాస కేంద్రానికి పరిశీలించి పునరావాస కేంద్రాల వద్ద బాధితులకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. కార్యక్రమంలో దుమ్ముగూడెం ఆర్.ఐలు ఆదినారాయణ, లక్ష్మయ్య, పలువురు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ



కొత్తగూడెం క్రైం, జూలై 20 - ప్రభాతవార్త: గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం క్రమంగా పెరుగుతూ ప్రమాదస్థాయికి చేరుకుంటుంది. కావున గోదావరి నది పరివాహక లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ వినీత్ వెల్లడించారు. ప్రజలు ఎవరూ భయభ్రాంతులకు గురి కావాల్సి న అవసరం లేదని, అన్ని శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. గోదావరి నది ఉధృతిని ప్రజలు అధికారుల సూచనలను పాటిస్తూ పోలీస్ వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే డయల్ 100కు కాల్ చేసి పోలీస్ వారి సహాయం తీసుకోవాలని సూచించారు.

# చెల్లని చెక్కు కేసులో ఒక సంవత్సరం జైలు శిక్ష

ఖమ్మం లీగల్, ప్రభాతవార్త: ఖమ్మం పట్టణానికి చెందిన పి శ్రీనివాసరావుకి చెల్లని చెక్కు కేసులో ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు ఫిర్యాదికి రూ.9.50లక్షలు చెల్లించాలని ఖమ్మం స్పెషల్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి ఆర్ శాంతి లత గురువారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు .. ఖమ్మం పట్టణానికి చెందిన యారకల శంకర్ వద్ద నిందితుడు తన కుటుంబ అవసరాల కోసం 2015 జనవరి 5న రూ.8లక్షలు అప్పుగా తీసుకుని అదే రోజు నిందితుడిని తన రుణం తిరిగి చెల్లించమని ఒత్తిడి చేయగా నిందితుడు 2015 డిసెంబర్ 28న రూ.9.50లక్షల చెక్కును జారీ చేశాడు. అట్టి చెక్కును ఫిర్యాది తన బ్యాంకు ఖాతాలో జమ చేయగా, నిందితుని ఖాతాలో సరిపడ నగదు లేకపోవడంతో చెక్కు నిరాధారణకు గురైంది. ఫిర్యాది తన న్యాయవాది అయిన కొల్లిపాక కమలాకర్ రావు ద్వారా లీగల్ నోటీసు జారీ చేసి కోర్టులో ప్రయివేట్ కేసు దాఖలు చేశారు. ఈ కేసును విచారించిన న్యాయమూర్తిపై విధంగా తీర్పు చెప్పారు.

# మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన స్వామి



పాల్వంచ, జూలై 20 - ప్రభాతవార్త: పాల్వంచ మున్సిపల్ కమిషనర్‌గా అజ్మీరా స్వామి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఆయనకు కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు. పాలక మండలి లేని పాల్వంచ మున్సిపాలిటీకి వచ్చిన నూతన కమిషనర్ తన మార్క్ ఎలా చూపిస్తారో వేచి చూడాలి.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న కమిషనర్ స్వామి



పాల్వంచ మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసి యున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మ తల్లి అమ్మవారిని నూతన మున్సిపల్ కమిషనర్ స్వామి అమ్మవారిని దర్శించు కొని ప్రత్యేక పూజలు చేశారు. వీరికి పూజల అనంతరం అర్చకులు ఆశీర్వచనంతో పాటు అమ్మవారికి శేషవస్త్ర ప్రసాదంను అందించారు. వీరి తో పాటు మున్సిపల్ డీఈ, ఏఈలు పాల్గొన్నారు.